www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 152 గురువారం, ఫిబ్రవరి 26, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

వేంపల్లె నందీశ్వరాలయంలో
## విగ్రహ ప్రతిష్ట
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్



**పులివెందుల, 25 :** వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందుల లో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటల కు వేంపల్లి మండలం నందిపల్లి నందీ శ్వర ఆలయాన్ని

మిగతా2లో...

## యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు
- కేంద్రం చర్యను తప్పపట్టిన ప్రియాంక



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25 :** ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ నేతలు భారత్–అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెత్తారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన

మిగతా2లో...

## ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండ
- ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, 25 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లిన సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన

మిగతా2లో...

# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

- పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి
- కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు
- బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష





**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందిం చాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావల ంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం

మిగతా2లో...

న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే
# సహించబోం..

- పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు
- వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25 :** ఎన్‌సీఈ ఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయ వవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపె ట్టడంపై సుప్రీం కోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని,

మిగతా2లో...

## జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్ల నరికివేత
- ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమైన చర్య అన్న కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** కాంగ్రెస్ కబంద హస్తాల్లో చిక్కుకుని రెండేళ్లుగా విలవిలలాడుతున్న తెలంగాణలో మనషులనే కాదు.. చివరికి పచ్చని చెట్లను కూడా బతకనివ్వడం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం ఉండాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన ప్లలె ప్రకృతి వనాలపై కూడా పగబట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మహబూబ్ నగర్‌లోని దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలోని 200 చెట్లను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే నిర్దాక్షిణ్యంగా నరికివేయడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. పదేళ్లపాటు ఆహ్లాద వాతావరణంలో కళకళలాడిన ప్లలెలను అన్నిరకాలుగా ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ నిజస్వరూపం రోజుకో రూపంలో బయటపడుతోందని తెలిపారు. ఇప్పటికే చెక్ డ్యామ్‌లను పేల్చివేస్తున్నారని.. చెరువులను చెరబట్టారని.. వ్యవసాయాన్ని కుప్పకూల్చారని.. కులవృత్తులను కాలరాశారని పేర్కొన్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా అడ్డంగా

మిగతా2లో...

## గతం కన్నా ధృడంగా అమెరికా ఆర్థిక వృద్ధి

- దేశాన్ని మరింత ధృడంగా నిర్మించడమే లక్ష్యం
- సాదాసీదా స్తాయి నుంచి సుదృఢ అమెరికాను నిర్మించా
- పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం
- ఇరాన్ అణు కార్యాక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
- తన పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
- స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ సుదీరఘ ప్రసంగం



**వాషింగ్టన్,ఫిబ్రవరి 25 :** అమెరికా గతంలో కన్నా దృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే జాతీయ పునరుజ్జీవం, ఆర్థిక వృద్ధితోపాటు ప్రపంచ ప్రభావంపై దృష్టి సారించినట్లు డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ప్రపంచ స్థాయిలో అమెరికా మెరుగుపడిందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వరకు అమెరికా సాదాసీదాగా ఉండేదని.. కానీ ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలిచిందని ధీమా వ్యక్తం చేశారు. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం.. ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను పురుషుల హాకీ ఒలింపిక్స్ విజేత కానర్ హెల్లెబ్ర్యూక్‌కు ప్రదానం చేయనున్నట్లు

మిగతా2లో...

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి పదవీకాలం పొడిగింపు



2లో



## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది.

బౌరంపేటలో
# వక్ఫ్ భూముల కబ్జా !?



ధరణిలో వక్ఫ్ బదులు మేకల వెంకటేష్ పేరు.!

అధికారులకు వాటాలు ఎంత.!

వివరాలు 5లో

గురువారం, ఫిబ్రవరి 26, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్ధేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు.

ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు. పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బ్జడెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బ్జడెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహ రావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞాన ప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

**తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం**

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

# గతం కన్నా ధృడంగా అమెరికా ఆర్థిక వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత తొమ్మిది మాసాల్లో అమెరికాలోకి ప్రవేశించిన అక్రమ వలసదారులు శాతం సున్నాకు చేరిందని పేర్కొన్నారు. 2028లో ఒలింపిక్స్‌కు అమెరికా వేదిక కానుందని ప్రకటించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పౌరుల సంక్షేమానికే తమ తొలి ప్రాధాన్యమన్నారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్‌తో అమెరికన్లకు ఉపశమనం కలిగిందన్నారు. అలాగే సరిహద్దు భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పూర్తిగా నిరోధించామని ట్రంప్ చెప్పారు. దేశంలోని ఆర్థిక అంశాల ను సైతం ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. గ్యాస్ ధరలు తగ్గించామని.. ఆ తర్వాత అంటే.. మూడు నెలల్లో యూఎస్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుందన్నారు. తమ కొత్త స్నేహితుడు, భాగస్వామి అయిన వెనిజులా నుంచి 80మిలియన్ బ్యారెళ్ల చమురును తీసుకున్నామని ఆయన వివరించారు. ఇదంతా ఆ దేశ నాయకుడు నికోలస్ మదురోను పదవీచ్యుతుడిని చేసిన నాటినుంచి నేటివరకు ఇది చోటు చేసుకుందన్నారు. దాంతో ఆమెరికా చమురు ఉత్పత్తి రోజుకు 60 వేల బ్యారెళ్ల మేర పెరిగిందని సోదాహరణగా విపులీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రతిజ్ఞ.. డ్రిల్, బేబీ, డ్రిల్‌ను ట్రంప్ ఉటంకించారు. వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో ఉభయసభలను ఉద్దేశించి ఆయన అతి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సుమారు గంటా 50 నిమిషాల పాటు ట్రంప్ మాట్లాడారు. తన ప్రసంగాల్లో ఇదే అతిసుదీర్ఘమైందిగా రికార్డుకెక్కింది. 2000 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ అత్యధికంగా 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పుడు ఆ రికార్డును ట్రంప్ బ్రేక్ చేశారు. గత ఏడాది మార్చిలో కూడా ట్రంప్ సుమారు 100 నిమిషాల పాటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన విషయం తెలిసిందే. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా ఆర్థిక ఎజెండా గురించి ప్రస్తావించారు. ఇక ఇరాన్ అంశంలో వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఆ సమస్యను దౌత్యం ద్వారా పరిష్కరించేందుకు ఇష్టపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ అణ్వాయుధాలను సమీకరిస్తున్న ఇరాన్ వైఖరిని మాత్రం ట్రంప్ ఖండించారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ విరమించుకోవాలన్నారు. అమెరికాను తాకే క్షిపణులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. కానీ దీనిపై ఆయన తన ప్రసంగంలో ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. యురోప్‌కు ప్రమాదంగా మారే కొన్ని మిస్సైల్స్‌ను ఇప్పటికే ఇరాన్ డెవలప్ చేసిందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న అమెరికా బేస్‌లను కూడా టా÷-గ్గ÷ట్ చేసే రేంజ్ ఇరాన్‌కు ఉందన్నారు. ఇక అమెరికా భూభాగానికి చేరుకునే స్థాయికి తగ్గ క్షిపణులను కూడా ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మిడిల్ ఈస్ట్‌పై ట్రంప్ ఎక్కువగా ఫోకస్ చేయడం వల్ల.. ఇరాన్‌తో యుద్ధానికి ఆ దేశం సిద్ధం అవుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తాము ఇచ్చిన డిమాండ్లను ఒకవేళ ఇరాన్ అంగీకరించకపోతే, అప్పుడు ట్రంప్ అనుకున్నంత పనిచేసే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడి చేశామని, ఆ దాడి వల్ల ఆ దేశ న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్ స్తంభించినట్లు ట్రంప్ చెప్పారు. న్యూక్లియర్ వెపన్ అంశంలో ఇరాన్ ఇంకా ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. అణ్వాయుధాలను తయారు చేయమన్న వ్యాఖ్యలు ఇంకా ఇరాన్ నుంచి రావడం లేదన్నారు.



# హైకోర్టులో ఐపిఎస్ అధికారి నాయక్ ముందస్తు బెయిల్

**అమరావతి,ఫిబ్రవరి 25 :**ఏపీ హైకోర్టులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ బుధవారం ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సునీల్ నాయక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. రఘురామ అరెస్ట్ సమయంలో ఏపీ సీఐడీ ఎస్పీగా ఆయన ఉన్నారు. రెండు రోజుల క్రితం సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసేందుకు ఎస్పీ దామోదర్ బిహార్ వెళ్లారు. ఈ క్రమంలోనే ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చేందుకు నిరాకరించింది బిహార్ కోర్టు. దీంతో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు సునీల్ నాయక్. ముందస్తు బెయిల్ పిటిషన్ రేపు(గురువారం) విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**• క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి



ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ÷ూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

# వేంపల్లె నందీశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ జగన్ సందర్శించారు. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య తీవ్రంగా ఖండించదగినది. సిగ్గుచేటైన విషయం. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యొక్క నిర్భయ సైనికులకు దృఢంగా అండగా నిలుస్తుంది ' అని ఆమె బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. చేశారు. అని ప్రియాంక ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ÷ూగా, ఎఐ సదస్సులో షర్ట్ విప్పి నిరసన తెలిపిన ఘటనకు కీలక సూత్రధారిగా భావించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరు భాను చిబ్‌ను మంగళవారం అరెస్టు చేశారు. ఉదరు భానుతోపాటు మరో ఆరుగురు కాంగ్రెస్ కార్యకర్తల్ని అరెస్టు చేసి.. వారిపై అల్లర్లకు పాల్పడినట్లు పోలీసులు అభియోగాలు మోపారు.

# ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండ

(మొదటి పేజీ తరువాయి)

తొలి భారత ప్రధాని తానేనని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'భారత్, ఇజ్రాయెల్.. ప్రాచీన నాగరికత కలిగిన దేశాలు. ఇజ్రాయెల్‌తో 140 కోట్ల భారతీయుల స్నేహం, గౌరవం, భాగస్వామ్యం ఉంది. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాం. ఉగ్రవాదంతో దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నాం. ఉగ్రవాదానికి భారత్ పూర్తి వ్యతిరేకం. శాంతిస్థాపన అనేది అంత సులువైన విషయం కాదు. ఉనికి కోసం యూదులు అనేక కష్టాలు పడ్డారు'.ఇజ్రాయెల్‌ను గుర్తించిన 1950 లోనే నేనూ జన్మించా. ఇజ్రాయెల్‌తో భారత్‌కు చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ పౌరులను హమాస్ చంపడం దారుణం. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించం. పాలస్తీనా సమస్యలపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరి వీడాలి. భారత్ ఎప్పుడూ చర్చలు, శాంతినే కోరుకుంటుంది' అని అన్నారు. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ పార్లమెంటులో ఘనస్వాగతం లభించింది. ఇజ్రాయెల్ పార్లమెంటు 'నెస్సెట్'ను ఉద్దేశించి మోదీ బుధవారంనాడు ప్రసంగించారు. పార్లమెంటు హాలులోకి మోదీ ప్రవేశించగానే సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో మోదీకి స్వాగతం పలికారు. 'మోదీ... మోదీ' నినాదాలు హోరెత్తించారు. సాధారణంగా అమెరికా అధ్యక్షుడు వంటి అత్యంత కీలక మిత్రదేశాల అధినేతలకు మాత్రమే దక్కే ఈ అరుదైన గౌరవం భారత ప్రధానికి దక్కడం విశేషం. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా మాట్లాడుతూ, నెస్సెట్ స్పీకర్‌గా సభలో ప్రసంగించనున్న తొలి ప్రధానిని ఆహ్వానించే అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. 'థాంక్యూ ప్రైమ్ మినిస్టర్ మోదీ' అంటూ హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

# న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే సహించబోం..

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

(మొదటి పేజీ తరువాయి)

తమ వాదనలను వినిపిం చడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు

# జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్ల నరికివేత

(మొదటి పేజీ తరువాయి)

నరికేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఈ దుశ్చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'పల్లె కన్నీరు పెడుతుందో' అని మరోసారి పాడుకునే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలోని ప్రతి గ్రామం తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె. శ్రీనివాసరెడ్డి పదవీకాలం మరో రెండేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ 24తో ఆయన పదవీకాలం ముగిసింది. దీంతో కొత్తవారిని నియమిస్తారని అంతా అనుకున్నారు. కానీ ప్రభుత్వం తిరిగి శ్రీనివాసరెడ్డికే అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో మరో రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. తన పదవీకాలం పొడిగించినందుకు ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** పటాన్చెరు డివిజన్ పరిధిలోని నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు మంజూరు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని నందన్ ప్యారడైజ్ కాలనీలో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్స్ నూతన కార్యాలయం ప్రారంభం







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్‌లో స్థానిక యువకులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్స్ నూతన కార్యాలయాన్ని బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, ఇటువంటి సంస్థలు స్థానికంగా ఉపాధి అవకాశాలు సృష్టించి ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంస్థ యాజమాన్యం స్థానిక నాయకులు కలిసి ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ని శాలువాతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.వి. రవీందర్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, మురళీ యాదవ్, చింత మల్లేష్, శంభిపూర్ నగేష్, మన్నే బలరాజ్ , సంస్థ యాజమాన్యం గడిల బాబు, శంభిపూర్ రవిరాజ్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు

### -ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం.







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు. పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు సహాయక చర్యలు కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ విజయ్ వర్ధన్ బందోబస్తు సిబ్బందిని సమీక్షించి, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల తక్షణ సాయానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం/ఫిబ్రవరి25/(పీపుల్స్ న్యూస్ ):** ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్ తో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్డర్ సూచించారు నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు.
జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** నూతనంగా ఏర్పాటైన జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పటాన్చెరు, అమీన్పూర్ సర్కిల్ బల్దియా అధికారులు, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు మరియు అమీన్పూర్.. ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతి రోజు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. రెండు సర్కిల్ల పరిధిలో గల తెల్లాపూర్, ముత్తంగి, పటాన్చెరు, జెపి కాలనీ, అమీన్పూర్, బీరంగూడ, రామచంద్రాపురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లో పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలానికి అనుగుణంగా రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీరు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం స్వచ్ఛ జలాలు అందించేలా కొత్త పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన పక్షంలో నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పచ్చదనం పారిశుద్ధ్య అంశంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని.. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి కాలనీలో తప్పనిసరిగా రోడ్లు శుభ్రపరచడంతో పాటు.. విధిగా చెత్తను సేకరించేలా చూడాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన హోర్డింగులను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు సైతం కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ జిఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, తహసిల్దార్లు వెంకటేష్, సరస్వతి, శానిటేషన్ డీఈ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర మరింత పెరగాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని.. రాబోయే రోజుల్లో వారి పాత్ర మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని అన్నారు. సంపూర్ణ విశ్వాసంతో పరీక్షలు రాయాలని కోరారు. గత దశబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు..సొంత నిధులతో పరీక్ష సామాగ్రి తో పాటు మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణ, గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాములు, బిజీలీ రాజు, నాయకులు శ్రీకాంత్, దాసు, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, యాదగిరి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సోమ్లు నాయక్, క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు రాజు, ప్రశాంత్ వర్మ, రాము, రామరాజు, కె వి ఎస్ ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా తీగలనాగరం చెరువు









### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాఫీతో లివర్ సమస్యలకు చెక్.. రోజూ తాగితే లివర్ సేఫ్..



చాలా మంది రోజూ ఉదయం పూట బ్లాక్ కాఫీని తాగుతూ ఉంటారు. బ్లాక్ కాఫీ శరీరంలో శక్తిని, చురకుదనాన్ని పెంచుతుంది. శరీరానికి ఒక కొత్త ఉత్సాహాన్ని అందిస్తుంది అని చెప్పవచ్చు. ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బ్లాక్ కాఫీ ఎంతో చక్కగా పని చేస్తుంది. అయితే బ్లాక్ కాఫీ కాలేయ ఆరోగ్యానికి ఎంతో మంచిది అని మీకు తెలుసా.చాలా మంది రోజూ ఉదయం పూట బ్లాక్ కాఫీని తాగుతూ ఉంటారు. బ్లాక్ కాఫీ శరీరంలో శక్తిని, చురకుదనాన్నిపెంచుతుంది. శరీరానికి ఒక కొత్త ఉత్సాహాన్ని అందిస్తుంది అని చెప్పవచ్చు. ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బ్లాక్ కాఫీ ఎంతో చక్కగా పని చేస్తుంది. అయితే బ్లాక్ కాఫీ కాలేయ ఆరోగ్యానికి ఎంతో మంచిది అని మీకు తెలుసా. బ్లాక్ కాఫీ తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ వ్యాధితో పాటు కాలేయానికి నష్టం కలిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అయితే అప్పుడప్పుడు జీవక్రియ సంబంధిత అనారోగ్య సమస్యలు కూడా అనేకం తలెత్తుతుంటాయి. కాలేయంపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. ఇలాంటి తరుణంలో బ్లాక్ కాఫీ కాలేయ ఆరోగ్యానికి మంచిదా.. కాదా.. బ్లాక్ కాఫీ కాలేయానికి ఏవిధంగా మేలు చేస్తుంది.. బ్లాక్ కాఫీ కాలేయ ఆరోగ్యంపై ఏ విధంగా ప్రభావాన్ని చూపిస్తుంది.. బ్లాక్ కాఫీ తీసుకోవాలా.. వద్దా వంటి విషయాల గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.బ్లాక్ కాఫీ తాగే వారిలో లివర్ సమస్యలు లేవు..బ్లాక్ కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో, రోజుకు రెండు నుండి మూడు కప్పులు తాగే వారిలో కాలేయ వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కాఫీ ఆరోగ్యకరమైన కాలేయ ఎంజైమ్ స్థాయిలను పెంచడంలో, కాలేయ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఆధారాలు సూచిస్తున్నాయి. ATL, AST, GGTP వంటి ఎంజైమ్ లు కాలేయ పనితీరును సూచిస్తాయి. ఈ ఎంజైమ్ లు ఎంత ఎక్కువగా ఉంటే కాలేయ పనితీరు, డిటాక్సిఫికేషన్ అంత చక్కగా ఉన్నట్టు అర్థం. బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఈ ఎంజైమ్ ల స్థాయిలు పెరిగి కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఇప్పటికే కాలేయ సమస్యలతో బాధపడే వారు బ్లాక్ కాఫీ తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని పరిశోధనలు కూడా తెలియజేస్తున్నాయి. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, ఆల్కహాలిక్ సంబంధిత ఫ్యాటీ లివర్ సమస్యలతో బాధపడే వారు రోజుకు రెండు కంటే ఎక్కువ కప్పుల బ్లాక్ కాఫీ తీసుకోవడం వల్ల ఫైబ్రోసిస్, సిర్రోసిస్, లివర్ క్యాన్సర్ వంటి ప్రమాదాలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇప్పటికే దీర్ఘకాలిక కాలేయ సమస్యలతో బాధపడే వారు క్రమం తప్పకుండా కాఫీని తీసుకోవడం వల్ల మరణాల సంఖ్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.అనేక పోషకాలు..బ్లాక్ కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, సహజ సమ్మేళనాలు, పాలీఫినాల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కాలేయ కణాలను రక్షించడంలో, జీవక్రియ ప్రక్రియలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. కాఫీ తాగని వారి కంటే కాఫీ తాగే వారిలో ఆరోగ్యకరమైన కాలేయ పనితీరును చూడవచ్చని కూడా వైద్యులు తెలియజేసున్నారు. ఇక కాఫీ కాలేయ ఆరోగ్యానికి మంచిది కదా అని దీనిని ఎక్కువగా కూడా తీసుకోకూడదు. రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. కాఫీని ఎక్కువగా తీసుకోవడం వల్ల నిద్రలేమి, జీర్ణాశయంలో చికాకు, యాసిడ్ రిఫ్లెక్స్ పెరిగే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. బ్లాక్ కాఫీ నివారణ మందు లాటింది కాదని కానీ మితంగా తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

## ఈ పండ్లను రోజూ తింటే మీ గుండె సేఫ్.. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు..



శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది గుండె సంబంధిత న వం న్య ల తో బాధపడు తున్నారు. గుండెపోటు, స్ట్రోక్ ల కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక గుండె ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం చాలా అవసరం.శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. గుండెపోటు, స్ట్రోక్ ల కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక గుండె ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యంగా ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లతో నిండిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పోషకాలన్ని కలిగి ఉన్న ఆహారాల్లో పండ్లు కూడా ఒకటి. పండ్లను తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. గుండె ఆరోగ్యాన్ని సంరక్షించడంలో సహాయపడే పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.బెర్రీలు, యాపిల్ పండ్లు..గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో బెర్రీ జాతికి చెందిన పండ్లు ఎంతో సహాయపడతాయి. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, రాస్ప్బెర్రీ వంటి పండ్లు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఆంథోసైనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి గుండె ప్రమాదాలను తగ్గించడంలో దోహదపడతాయి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. స్మూతీ, పెరుగు, ఓట్ మీల్ వంటి వాటితో ఈ పండ్లను కలిపి తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆపిల్ పండ్లు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఈ ఫైబర్ సహాయపడుతుంది. ఆపిల్స్ పాలీఫినాల్స్ ను కూడా కలిగి ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించే ప్రభావాలను కలిగి ఉంటాయి. ఆపిల్ ను తొక్కతో సహా కలిపి తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.అవకాడో, నారింజ పండ్లు..అవకాడోలు మోనోశాచురేటెడ్ కొవ్వులను కలిగి ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరం. వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది. అవకాడోలను తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. హోల్ గ్రెయిన్ టోస్ట్ లతో, సలాడ్స్, స్మూతీ వంటి వాటితో అవకాడోలను కలిపి తీసుకోవచ్చు. నారింజ పండ్లు గుండె ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయి. వీటిలో విటమిన్ సి, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని, రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ధమనుల ధృడత్వాన్ని తగ్గించడంలో ఎంతో సహాయపడతాయి. తాజా నారింజ పండ్ల రసాన్ని తీసుకోవడం లేదా నారింజ పండ్లను నేరుగా నమిలి తినడం వంటివి చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.దానిమ్మ పండ్లు..ఇక దానిమ్మ పండ్లు కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో దోహదపడతాయి. దానిమ్మ పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు,ప్యూనికాలాజిన్లు ఉంటాయి.ఇవి ధమనుల్లో అడ్డంకులు ఏర్పడకుండా కాపాడడంలో, రక్తప్రవాహాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. సలాడ్లు లేదా పెరుగు మీద దానిమ్మ గింజలను చల్లి తీసుకోవడం ద్వారా, స్వచ్ఛమైన దానిమ్మ పండ్ల రసాన్ని తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ఈ విధమైన పండ్లను రోజూ ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# వృద్ధ దంపతుల ఇంట్లో బంగారు నగలు అపహరణ

### 95.4 గ్రాముల బంగారం స్వాధీనం భారీ చోరీకి పాల్పడిన మహిళ అరెస్టు






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 25, (పీపుల్స్ న్యూస్) :** వృద్ధ దంపతులకు కేర్ టేకర్‌గా ఉంటూ, వారి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని భారీ చోరీకి పాల్పడిన మహిళను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి నుంచి సుమారు రూ. 3,88,000 విలువైన 95.4 గ్రాముల బంగారు ఆభరణాలు ,. నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం...... హబ్సిగూడ, గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ పి.ఎల్.కె.ఎమ్. రావు (79). వయసు పైబడిన కారణం చేత వీరు తమను చూసుకోవడానికి ఒక సహాయకురాలిని నియమించుకున్నారు. బడంగ్ పేట ఆల్మాస్ గూడ, మల్ రెడ్డి నగర్ కు చెందిన అల్లం తేజస్వి (43), గతంలో కిరాణా షాపు నిర్వహించి నష్టపోవడంతో భారీగా అప్పులపాలైంది. ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కడానికి దొంగతనం చేయాలని నిర్ణయించుకుంది. జూన్ 2025లో సునీత అనే మహిళ ద్వారా హబ్సిగూడలోని డాక్టర్ రావు ఇంట్లో నెలకు రూ. 18,000/- జీతానికి కేర్‌టేకర్‌గా చేరింది. దంపతుల నమ్మకాన్ని సంపాదించిన ఆమె, అక్టోబర్ 2025 నుండి ఫిబ్రవరి 23, 2026 మధ్య కాలంలో ఇల్లు మరియు బెడ్‌రూమ్ శుభ్రం చేసే నెపంతో అలమరలో ఉన్న బంగారు గొలుసులు, గాజులు, ఉంగరాలు మరియు చంద్రహారాన్ని విడతల వారీగా దొంగిలించింది. ఫిబ్రవరి 25న ఉదయం 07:30 గంటల సమయంలో హబ్సిగూడ బస్ స్టాప్ వద్ద నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె నేరాన్ని అంగీకరించడంతో, దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. 95.4 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ రూ. 3,80,000/-) రూ. 8,000/- నగదు. స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కె మూర్తి, , ఓయూ డివిజన్ ఏసీపీ జి. జగన్ మార్గదర్శకత్వంలో, ఓయూ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ పర్యవేక్షణలో ఎస్.ఐ పి. కరుణాకర్ క్రైమ్ టీం (హెచ్.సి సత్యనారాయణ, విజయ్ కుమార్, వెంకటేష్, మహిళా కానిస్టేబుళ్లు ప్రియాంక, చెరుపల్లి ప్రియాంక) ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించారు.

# తాళం దాచిన చోటే దొంగకు దొరికింది !

### జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు.




**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్) :** బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని అక్కడి నుంచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు. అదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్‌లలో, కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచిస్తున్నారు

# నాగర్ కర్నూల్ ఘటనపై ఖని లో రజక సంఘం కొవ్వొత్తుల నిరసన









### రజక చిన్నారి మృతికి సంతాపం... నిందితులకు కఠిన శిక్షల కోసం డిమాండ్

**గోదావరిఖని ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్):**నాగర్ కర్నూల్లో రజక కుటుంబంపై జరిగిన అగ్రవర్ణాల దాడిని ఖండిస్తూ, రజక చిన్నారి మృతికి సంతాపంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, స్థానికులు పాల్గొని సంఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు."పాశవిక దాడి... బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలి"నిరసన కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దామనపల్లి రాజేశం, కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్‌లో రజక కుటుంబంపై జరిగిన దాడి పాశవిక చర్య అని తీవ్రంగా ఖండించారు. బడుగు బలహీన వర్గాలన్నీ ఐక్యవేదికగా ఈ ఘటనను ఖండించి, సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నిందితులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలి.ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించడంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని కోరారు.సంఘీభావంతో పాల్గొన్న నాయకులుఈ నిరసన కార్యక్రమంలో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్, ఉపాధ్యక్షులు జాలిగపు ఐలయ్యతో పాటు కంచర్ల సారయ్య, నిమ్మల సమ్మయ్య, గుండ్రాతి నారాయణ, మావురపు మల్లేష్, శనిగరపు రాజేశం, ముక్కెర శ్రీనివాస్, పొలంపల్లి సారయ్య, పసునూటి సంపత్, బిజిగిరి వెంకటరాజం, ఎజ్జ రాజయ్య, నగునూరి రాజేశం, శంకర్, నాంపల్లి సమ్మయ్య, మునుగంటి పోషం, కనకయ్య, కొమురయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# సన్మానం కాదు... సేవా బాధ్యతలకు శ్రీకారం..!





**గోదావరిఖని, ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్):**ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 29వ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించిన నిమ్మ రాజుల రజిని రవికి మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన ఈ అభినందన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

"ప్రజా సేవే నా లక్ష్యం" -- కార్పొరేటర్ రజిని రవి

ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ రజిని రవి, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 29వ డివిజన్ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సూపర్వైజర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు సమన్వయంతో పని చేస్తామని వారు తెలిపారు. కార్పొరేటర్ నాయకత్వంలో శుభ్రమైన, సక్రమమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

అభివృద్ధి కొత్త అధ్యాయానికి శ్రీకారం

ఈ సన్మానం 29వ డివిజన్ ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. ప్రజా సేవకు అంకితభావంతో ముందుకు సాగుతున్న కార్పొరేటర్ రజిని రవికి స్థానికులు అభినందనలు తెలియజేశారు. డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి కోసం ఇది నూతన ఆరంభమని అభిప్రాయపడ్డారు.

# వెలిగొండ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్.




**మార్కాపురం, ఫిబ్రవరి 25 :** వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం) దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులని పరిశీలించారు.రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కెనాల్‌లో సీఎం చంద్రబాబు తిరిగారు. స్థానికంగా ఏఏ పంటలు పండిస్తున్నారో అన్నదాతలని అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ పనుల గురించి అధికారులతో చర్చించారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిలో వేగం పెంచాలని మార్గనిర్దేశం చేశారు.అలాగే, వెలిగొండ రెండో టన్నెల్‌లో పని చేస్తున్న ఇంజనీర్స్‌తో లైవ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టన్నెల్‌లో లైనింగ్ పనులని లైవ్‌లో పరిశీలించారు. జూన్ 15వ తేదీ నాటికి టన్నెల్‌లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభిస్తానని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ప్రతి సోమవారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై సమీక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## శ్రీకాకుళం పట్టణంలో డయేరియా.. మున్సిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు




**అమరావతి :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల డయేరియా ప్రబలిందని పేర్కొంటూ శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇటీవల శ్రీకాకుళం పట్టణ ప్రాంతాలయిన కాకివీధి, గోల్కొండ రేవు, దమ్మలవీధి, మంగువారితోట ప్రాంతాల్లో డయేరియా సోకి ఒకరు చనిపోగా మరో 76 మంది ఆసుపత్రి పాలయ్యారు.విధుల్లో కమిషనర్ కూర్మారావు నిర్లక్ష్యంగా వ్యహరించారంటూ ప్రభుత్వ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా వార్డులల్లో ఇంటింటా సర్వే నిర్వహించి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తోంది

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు.. బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు




**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖ జిల్లా కోర్టులో బాంబులు పెట్టామని కాల్స్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోర్టు భవనం ఖాళీ చేయించి డాగ్ స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టింది. ప్రతి వాహనాన్ని చెక్ చేశారు. మరోవైపు తెలంగాణ హైకోర్టు, నాంపల్లి కోర్టుకూ బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని వెంటనే బయటకు పంపించారు. అనంతరం డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు.ఈ బెదిరింపు కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోట, అసెంబ్లీ సహా పలు పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్ రావడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. నాడు.. వెంటనే తనిఖీలు నిర్వహించిన అధికారులు ఎలాంటి బాంబులు లేవని స్పష్టం చేశారు.

## శ్రీకాకుళంలో అదుపులోకి డయేరియా

**అమరావతి, ఫిబ్రవరి 25:** శ్రీకాకుళంలో డయేరియా ప్రబలడంతో పలువురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతోపాటు మున్సిపల్ ఉన్నతాధికారులతో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ బుధవారం సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వారికి మంత్రి ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లోని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయాలని సూచించారు. అదనపు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి నారాయణ స్పష్టం చేశారు.మరోవైపు శ్రీకాకుళం నగరంలో డయేరియా కేసులు అదుపులోకి వచ్చాయి. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే గుండు శంకర్ పర్యటించారు. ఇక 50 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఏఎన్‌ఎంలతోపాటు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు.ఈ డయేరియా ప్రభావిత ప్రాంతంలో మున్సిపల్ కుళాయి నీటి సరఫరాను మంత్రి ఆదేశాలతో అధికారులు నిలిపివేశారు. ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లోని నీటి నమూనాలను ఇప్పటికే శ్రీకాకుళం, వైజాగ్ ల్యాబ్‌లకు పంపారు. అందుకు సంబంధించిన నివేదిక రావాల్సి ఉంది.ఇటీవల శ్రీకాకుళం నగరంలో రహదారి మరమ్మతులు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలో డయేరియా ప్రబలిందని అధికారులు గుర్తించారు. కలుషిత నీరు, నిల్వ చేసిన ఆహారం వల్లే ఈ వ్యాధి ప్రబలినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.ఇంకోవైపు వాటర్ పైపు లైన్లు లీకేజీలను గుర్తించేందుకు ప్రత్యేక ఇంజినీరింగ్ బృందాలతోపాటు పారిశుద్ధ్యానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. రాత్రుళ్లు సైతం ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. బాధితుల కోసం జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరిన వారి వైద్య ఖర్చులను తామే భరిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

# బౌరంపేటలో వక్ఫ్ భూముల కబ్జా !?

## ధరణిలో వక్ఫ్ బదులు మేకల వెంకటేష్ పేరు.! అధికారులకు వాటాలు ఎంత.!

District
Medchal-Malkajigiri | మేడ్చల్-మల్కాజిగిరి
Mandal
Gandimaisamma Dundigal | గండిమైసమ్మ దుండిగల్
Village
Bowrampet | బౌరంపేట్

Pattadar / Authorised Person Name
మేకల వెంకటేష్ / మేకల వెంకటేష్
Father / Husband's Name
పోచయ్య / పోచయ్య
Khata Number
1623

PPB Number
T06040******
eKYC Status
Aadhaar available & e-KYC completed

Total Extent (Ac. Gts)
1.2800
Survey No./ Sub-Division No.
663
Land Status
Digital Signed


Nature of Land
Patta
Classification of Land
Thari

Land Type
Agriculture Lands

Market value of Survey no.(in INR)
14700000

Transaction Status

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 25 (పీపుల్స్ న్యూస్)** బౌరంపేటలో వక్ఫ్ భూములపై మరోసారి వివాదం చెలరేగింది. సర్వే నంబర్లు 633, 634, 635, 716లో గతంలో స్టేట్ వక్ఫ్ బోర్డ్ ఆస్తిగా నమోదైన భూములు ప్రస్తుతం కొందరు ప్రవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఇలా వెళ్లగలిగిందని ఆశ్చర్య గురవుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ఈ భూములు ముస్లిం మైనారిటీ సమాజానికి చెందిన వక్ఫ్ ఆస్తులుగా పాత రికార్డుల్లో







ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఇటీవల కాలంలో అధికారుల అండదండలతో కొందరు బడాబాబులు ధరణి రికార్డుల్లో మార్పులు చేసి, తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు.ధరణి పోర్టల్‌లో పేర్లు మార్చేందుకు అవసరమైన పత్రాలు, అనుమతులు ఎలా పొందారు? వక్ఫ్ భూమిగా ఉన్న రికార్డులు ఎలా మారాయి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే శాఖ సిబ్బంది, రిజిస్ట్రేషన్ విభాగం పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వక్ఫ్ ఆస్తులు మతపరమైన, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాల్సినవిగా చట్టం చెబుతుండగా, అవి వ్యక్తుల స్వంత ఆస్తులుగా మారడం ఆందోళనకరమని మైనారిటీ సంఘాలు పేర్కొంటున్నాయి. భూముల అసలు స్థితిగతులను వెలికి తీసి, రికార్డులను సమీక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, వక్ఫ్ భూములపై ఎవరైనా అక్రమంగా హక్కులు పొందితే వాటిని రద్దు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తులో మరిన్ని వక్ఫ్ ఆస్తులు కూడా ఇదే విధంగా కబ్జా అయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశం బౌరంపేటలో చర్చనీయాంశంగా మారగా, అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.



**భారీగా మట్టే డంపింగ్..**

నగర పరిధిలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుండటంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆస్తిగా ఉండాల్సిన భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తూ, భారీగా మట్టిని డంపింగ్ చేస్తుండగా సంబంధిత అధికారులు మాత్రం మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. స్థలాన్ని క్రమంగా సమతలపరచడానికి ట్రాక్టర్లు, లారీలు వినియోగిస్తూ రోజూ మట్టి తరలింపులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇది ఒక్కరోజు వ్యవహారం కాదని, గత కొద్ది వారాలుగా యథేచ్ఛగా డంపింగ్ జరుగుతూనే ఉందని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ శాఖలు స్పందించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

**ఫిర్యాదులు చేసినా చర్యలు లేవు**

స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి స్థల పరిశీలన గానీ, పనులు నిలిపివేయడానికిగానీ చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. "సాధారణ ప్రజలు చిన్న షెడ్ కట్టినా వెంటనే నోటీసులు ఇస్తారు. కానీ కోట్ల విలువైన భూమి కబ్జా అవుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నిస్తున్నారు.

**డంపింగ్ వెనుక ఉద్దేశ్యం ఏమిటి?**

భూమిని ముందుగా మట్టితో నింపి, తర్వాత అక్రమ లేఅవుట్‌గా మార్చే యత్నమా? లేక కమర్షియల్ ప్రయోజనాల కోసం సన్నాహక చర్యలేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇలాంటి పద్ధతుల్లో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించిన ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

**ప్రజా ఆస్తి రక్షణపై నిర్లక్ష్యమా?**

District
Medchal-Malkajigiri | మేడ్చల్-మల్కాజిగిరి
Mandal
Gandimaisamma Dundigal | గండిమైసమ్మ దుండిగల్
Village
Bowrampet | బౌరంపేట్

Pattadar / Authorised Person Name
మేకల వెంకటేష్ / మేకల వెంకటేష్
Father / Husband's Name
పోచయ్య / పోచయ్య
Khata Number
1623

PPB Number
T06040******
eKYC Status
Aadhaar available & e-KYC completed

District
Medchal-Malkajigiri | మేడ్చల్-మల్కాజిగిరి
Mandal
Gandimaisamma Dundigal | గండిమైసమ్మ దుండిగల్
Village
Bowrampet | బౌరంపేట్

Pattadar / Authorised Person Name
మేకల వెంకటేష్ / మేకల వెంకటేష్
Father / Husband's Name
పోచయ్య / పోచయ్య
Khata Number
1623

PPB Number
T06040******
eKYC Status
Aadhaar available & e-KYC completed

ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన, ప్రజల అవసరాలకు కేటాయించిన భూములు ఇలా కబ్జాకు గురైతే భవిష్యత్‌లో పార్కులు, పాఠశాలలు, ఆసుపత్రుల కోసం భూమి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, స్థలాన్ని సర్వే చేయించి, అక్రమ డంపింగ్‌ను ఆపి, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన వారే మౌనం పాటిస్తే... ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అనే ప్రశ్నకు సమాధానం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టును నిర్లక్ష్యంగా వదిలేశారు

**మార్కాపురం జిల్లా, ఫిబ్రవరి 25 :** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. ఇవాళ(బుధవారం) మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.పోలవరం ప్రాజెక్టుతో ఏపీకి పూర్వ వైభవం..మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నానని, అలాగే



మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండతో రైతుల జీవితాలు బాగుపడతాయి..వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. 2014 నుంచి 2019 మధ్య పనులు పరుగులు పెట్టించానని తెలిపారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పశువైద్యుల ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్.

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పశువైద్యుల (వెటర్నరీ డాక్టర్లు) పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తోంది. ఈ విషయాన్ని ఏపీ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీ లో వెల్లడించారు. త్వరలోనే పశువైద్యుల ఖాళీలను భర్తీ చేస్తా మని.. ఇందుకోసం మరికొన్ని రోజులలో నోటిఫికేషన్ ఇవ్వను న్నట్లు తెలిపారు. పశువైద్యుల భర్తీ అంశంపై ఆర్థికశాఖ అనుమ తి కోసం ఆర్థిక శాఖ అధికారుల వద్దకు ఫైల్ పంపించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వెటర్నరీ ఆస్పత్రి భవనాల మరమ్మతుల కోసం ఏపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.25 కోట్లు కేటాయించిందని మంత్రి



వివరించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి, ఏలూరి సాంబశివరావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మురళీమోహన్ ఏపీలోని సదుపాయాలపై ప్రశ్నలు అడిగారు.ఈ నేపథ్యంలో ఆ ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన అచ్చెన్నాయుడు.. వైసీపీ హయాంలో అన్ని రంగాలను నాశనం చేశారని ఆరోపించారు. పశుసంవర్ధక శాఖ మంత్రిగా తాను బాధ్యతలు తీసుకునే సమయానికి వెటర్నరీ ఆస్పత్రులలో సిబ్బంది, మందులు, వైద్య పరికరాల కొరత ఉందని అన్నారు. పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే.. నోటిఫికేషన్ విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# 'న్యాయ వ్యవస్థలో అవినీతి'పై ఎన్‌సీఈఆర్‌టీ బుక్‌లో ఛాప్టర్- సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు


ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' అనే అధ్యాయాన్ని చేర్చడంపై సుప్రీం కోర్టు స్పందించింది. బుధవారం ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ పుస్తకంలో అధ్యాయాన్ని చేర్చడం తీవ్ర ఆందోళనకర అంశమని దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సీనియర్ అడ్వకేట్లు కపిల్ సిబాల్, అభిషేక్ ఎం సింఘ్వి ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 8వ తరగతి పిల్లలకు న్యాయ వ్యవస్థలో అవినీతిపై పాఠాన్ని చెప్పబోతున్నారని, ఇది చింత కలిగించే అంశమని వారు తెలిపారు. బ్యూరోక్రసీ, రాజకీయ టూల్లో ఉన్న అవినీతి గురించి ఒక్క అంశాన్నీ ప్రస్తావించకుండా, కేవలం న్యాయవ్యవస్థలోనే అవినీతి జరుగుతోందని అన్నట్టుగా విద్యార్థులకు చూపించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దీన్ని సుమోటోగా స్వీకరించాలని సుప్రీంకోర్టు బెంచ్‌కు సిబల్, సింఘ్వి విన్నవించారు ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోందిదీనిపై ఘాటుగా స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయవ్యవస్థకు అపకీర్తిని తెచ్చే అవకాశాన్ని తాను ఎవ్వరికీ ఇవ్వనని తేల్చి చెప్పారు. చట్టం తన పనిని తాను చేసుకుపోతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ న్యాయ వ్యవస్థకు అధిపతిగా తన పనిని తాను చేశానని, న్యాయ వ్యవస్థలో అవినీతి అనే ఛాప్టర్‌ను సుమోటోగా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకున్నానని వెల్లడించారు. ఇలాంటి అంశంపై సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో



ఛాప్టర్‌ను చేర్చడం అనేది ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ చర్యలాగే కనిపిస్తోందని, దీనిపై ఇంకా ఎక్కువ మాట్లాడలేనని సీజేఐ అన్నారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకొచ్చినందుకు కపిల్ సిబల్, అభిషేక్ ఎం సింఘ్వీలను ఆయన అభినందించారు. ఎంత పెద్ద స్థానంలో ఉన్నవారైనా సరే, ఆ ఛాన్స్ ఇవ్వను"భారత న్యాయ వ్యవస్థ అధిపతిగా ఈ అంశంపై నాకు పూర్తి అవగాహన ఉంది. మేం ఒకరోజు పాటు ఎదురు చూస్తాం. కచ్చితంగా యావత్ న్యాయ వ్యవస్థకు ఆందోళన కలిగించే అంశం. న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులకూ ఇది చింతించే విషయం. దీనిపై నాకు చాలా కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. అందుకే ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరిస్తున్నాను. ఎంత పెద్ద స్థానంలో ఉన్న వారైనా సరే, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశాన్ని నేను ఎవ్వరికీ ఇవ్వను. చట్టం తన పనిని తాను చేసుకుపోతుంది" అనే కీలక కామెంట్స్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేశారు. భారత రాజ్యాంగపు మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ కనిపిస్తోందని న్యాయమూర్తి జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి వ్యాఖ్యానించారు.ఫిబ్రవరి 23నే విడుదలైన సోషల్ సైన్స్ పుస్తకంవాస్తవానికి ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి కొత్త సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్ పార్ట్ – 2ను ఈ ఏడాది ఫిబ్రవరి 23నే విడుదల చేశారు. 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ : ఇండియా అండ్ బియండ్' అనే టైటిల్‌తో ఈ బుక్ వచ్చింది. ఇందులోనే ది రోల్ ఆఫ్ ది జ్యుడీషియరీ ఇన్ అవర్ సొసైటీ అనే వివాదాస్పద ఛాప్టర్ ఉంది. ఈ ఛాప్టర్‌లో జస్టిస్ డిలేయిడ్ ఈజ్ జస్టిస్ డినైడ్, కరప్షన్ ఇన్ ది జ్యుడీషియరీ అనే రెండు సెక్షన్లు ఉన్నాయి.

న్యాయవ్యవస్థలో అవినీతి, దేశంలో భారీగా పేరుకుపోయిన కోర్టు కేసులు, జడ్జీల కొరత, న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలను ఈ ఛాప్టర్‌లో ప్రస్తావించారు. జడ్జీలకు ఒక ప్రవర్తనా నియమావళి ఉంటుందని, దాని ప్రకారం వాళ్లు కోర్టులో, బయట వ్యవహరించాల్సి ఉంటుందని ఈ ఛాప్టర్‌లో పేర్కొన్నారు. 1947లో జరిగిన భారత్ –పాక్ విభజన, జలియన్ వాలా బాగ్ ఉదంతం వంటి అంశాలపైనా ఈ పుస్తకంలో కొత్త కోణంలో విశ్లేషణను అందించారనే చర్చ జరుగుతోంది. దీని విక్రయాలు ఫిబ్రవరి 24న మొదలయ్యాయి. ఇక ఎన్‌సీఈఆర్‌టీ 8వతరగతి సోషల్ సైన్స్ బుక్ పార్ట్ 1ను 2025 జులైలో విడుదల చేశారు. ఈ పాత సోషల్ సైన్స్ టెక్ట్స్ బుక్‌లో న్యాయ వ్యవస్థ నిర్మాణ స్వరూపం,కోర్టుల పాత్ర అనే అంశాలను మాత్రమే ప్రస్తావించారు.

# బీజేపీ కీలుబొమ్మగా పోలీసు శాఖ



**చెన్నై:** తనపై అశ్లీలంగా విమర్శలు, వ్యాఖ్యలు చేసిన బీజేపీ స్థానిక నేతకు పోలీసులు మద్దతుగా వ్యవహరించడం గర్హనీయమని కరూర్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి ఆరోపించారు. రాష్ట్ర పోలీసు శాఖలలో బీజేపీ నాయకులకు ఉన్న పలుకుబడిని చూసి దిగ్భ్రాంతి చెందుతున్నానని పేర్కొన్నారు. ఇటీవల కరూర్‌లో జరిగిన ఓ సభలో బీజేపీ జిల్లా శాఖ నాయకుడు సెంథిల్ నాథన్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణిపై అశ్లీల పదజాలంతో తీవ్ర విమర్శలు చేశారు. ఈ సంఘటన పట్ల బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు అన్నామలై తీవ్రంగా ఖండిస్తూ ప్రకటన కూడా చేశారు.ఈ నేపథ్యంలో తనపై అసభ్యపదజాలంతో విమర్శలు చేసిన సెంథిల్‌నాథన్‌పై ఎంపీ జ్యోతిమణి కరూర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆమె తన ఎక్స్ పేజీలో ఓ ప్రకటన జారీ చేస్తూ కరూరు జిల్లా పోలీసుల పనితీరు బీజేపీ నాయకులకు మద్దతునిచ్చే రీతిలో ఉందని, బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో ఉన్న తనపై బీజేపీ జిల్లా శాఖ నాయకుడు సెంథిల్‌నాథన్ బహిరంగంగా అసభ్య పదజాలంతో విమర్శలు చేసినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని పేర్కొన్నారు. బీజేపీ నేత సెంథిల్‌నాథన్‌ను ఉద్దేశపూర్వకంగా కరూర్ పోలీసులు అరెస్టు చేయడం లేదని,అంతేకాకుండా ఆయనకు సులువుగా బెయిల్ లభించేందుకు అన్ని విధాలా సహకరిస్తుండటం సిగ్గుచేటైన విషయమని ఆమె మండిపడ్డారు. ఈ సంఘటనలను బట్టి పోలీసు శాఖ బీజేపీ చేతిలో కీలుబొమ్మలా వ్యవహరిస్తోందని తేటతెల్లం అవుతోందన్నారు. తమిళ ప్రజలు పన్నుల రూపేణా చెల్లించే ధనంలో వేతనాలు పొందుతూ బీజేపీ అడుగులకు మడుగులొత్తేలా పనిచేసే పోలీసు శాఖ అవసరమా? అని జ్యోతిమణి ప్రశ్నించారు. మహిళలను కాపాడాల్సిన పోలీసులు నేరగాళ్లను కాపాడుతున్నారని, పోలీసు శాఖలో బీజేపీకి ఉన్న పలుకుబడిని చూసి తాను తీవ్ర దిగ్భ్రాంతి చెందుతున్నానని ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీలో దారుణం.. భార్య, ముగ్గురు ఆడబిడ్డలను చంపి భర్త పరార్




**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో అత్యంత దారుణమైన ఘటన జరిగింది. ఇంట్లో నిద్రిస్తున్న మహిళ, మూడు, నాలుగు, ఐదేళ్ల వయసున్న ఆమె ముగ్గురు పిల్లలు హత్యకు గురయ్యారు. మృతురాలి భర్త పరారీలో ఉన్నాడు. దాంతో అతడే భార్యబిడ్డలను చంపి పారిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి చందన్ పార్క్ ఏరియాలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది.చందన్ పార్క్ ఏరియాలో ముంచన్ కెవాత్ తన భార్య, ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నాడు. ఆజాద్‌పూర్ మండిలో కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం స్థానికులు వారి ఇంటికి వెళ్లి చూసేసరికి.. ముంచన్ భార్య, ముగ్గురు చిన్నారులు రక్తపు మడుగులో విగతజీవులై పడిఉండటం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.హంతకుడు పదునైన ఆయుధంతో వారి గొంతు కోసి చంపేసినట్లు గుర్తించారు. బాధితులు నిద్రలో ఉండగానే ఈ దాడి జరిగిందని, వారు ప్రతిఘటించే అవకాశం లేకుండా నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఘటన జరిగినప్పటి నుంచి ముంచన్ పరారీలో ఉన్నాడు. అతని ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో కుటుంబ కలహాల కారణంగానే అతడు ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారుమృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించిన అధికారులు, ప్రత్యేక బృందాలతో హంతకుడి కోసం వేట ప్రారంభించారు. సమీపంలోని సీసీటీవీ దృశ్యాలను సేకరించి నిందితుడి జాడ కోసం వెతుకుతున్నారు.


# పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'- డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు

**కర్ణాటక :** మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్‌లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు.తన కేబినేట్ సహచరుడు హెచ్‌సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను విననట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.ఢిల్లీకి వెళ్తా- అందులో కొత్త ఏం లేదు : డీకేతనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఢిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు



ఎలాంటి కాల్స్ రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం ఢిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహోళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు."నేను ఢిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను ఢిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు.మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా!గతేడాది, నవంబర్? 20తో కర్ణాటకలోని కాంగ్రెస్? ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవిపై గత కొద్దిరోజులుగా టాక్? నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్?లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# లగ్జరీ టూర్‌కు బీఎస్ఎస్ఎల్ అధికారి ప్లాన్.. షో కాజ్ నోటీస్ జారీ




**న్యూఢిల్లీ:** బీఎస్ఎస్ఎల్ అధికారి ఒకరు లగ్జరీ టూర్‌కు ప్లాన్ వేశారు. కుటుంబ సమేత పర్యటన కోసం 50 మంది అధికారులను కేటాయించారు. పలు వాహనాలు, బాత్ కిట్లు, షేవింగ్ కిట్లు, టవల్స్‌తో పాటు లోదుస్తులు వంటివి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇది వైరల్ కావడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఆయనకు షో కాజ్ నోటీస్ జారీ చేసింది. 1987 బ్యాచ్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ ఆఫీసర్ వివేక్ బంజాల్, బీఎస్ఎన్ఎల్‌లో డైరెక్టర్. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుటుంబంతో కలిసి ఆధ్యాత్మిక పర్యటన చేయాలని ఆయన నిర్ణయించారు.కాగా, బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బంజాల్, ప్రయాగ్‌రాజ్ పర్యటన కోసం విస్తృత, విలాసవంతమైన ఏర్పాట్లు చేయాలంటూ ఫిబ్రవరి 19న ఆదేశాలు జారీ అయ్యాయి. అందులో పాయింట్ టు పాయింట్ ప్రోట్రోకాల్ పాటించాలని పేర్కొన్నారు. 50 మందికి పైగా బీఎస్ఎన్ఎల్ అధికారులు, సిబ్బందికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించారు. ఆ అధికారి ప్రయాణం, ఆతిథ్య ఏర్పాట్లు, స్నానాల వద్ద సౌకర్యాలు, ఆలయాల సందర్శన సమయంలో సమన్వయం గురించి ప్రస్తావించారు.ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పురుషులు, మహిళల స్నానాల కోసం 8 బాత్ కిట్లు, షేవింగ్ సెట్లు, టవల్స్, లోదుస్తులు, హెయిర్ ఆయిల్, దువ్వెనలు, పేస్ట్‌లు, బ్రష్‌లు వంటి వ్యక్తిగత సంరక్షణ వస్తువులు, వాటర్ బాటిల్స్, స్నాక్స్, రిఫ్రెష్‌మెంట్‌లు, భోజనాలు, ఫొటోగ్రఫీ, ఎస్కార్ట్ సేవలు వంటి ఇతర సౌకర్యాలు, ఏర్పాట్లు చేయాలని బీఎస్ఎన్ఎల్ అధికారులకు ఆదేశాలు అందాయి.అయితే ఈ ఆర్డర్ కాపీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒకవైపు బీఎస్ఎన్ఎల్ అప్పుల్లో కూరుకుపోగా ఆ సంస్థ డైరెక్టర్ లగ్జరీ టూర్‌కు విస్తృత ఏర్పాట్లపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనను వివేక్ బంజాల్ రద్దు చేసుకున్నారు.కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ షో కాజ్ నోటీస్ జారీ చేసినట్లు చెప్పారు. ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# వివాదంలో బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ పర్యటన.. కేంద్రం షోకాజ్ నోటీసు

న్యూఢిల్లీ: భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్ వివాదంలో చిక్కుకున్నారు. యూపీలోని ప్రయాగ్ రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఆయన విస్తృత ఏర్పాట్లు చేసుకోవడం, ఇందుకు సంబంధించిన ఆయన చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్రం సీరియస్ అయింది. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అధికారి వివరణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.వివాదం ఇలా.షెడ్యూల్ ప్రకారం వివేక్ బంజాల్ ఈనెల 25–26 తేదీల్లో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. సుమారు 50 మంది బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని ఆ ఆదేశాల్లో



పేర్కొన్నారు. సిబ్బందికి 20 పనులు కూడా కేటాయించారు. ప్రయాగ్‌రాజ్‌లో అడుగుపెట్టగానే సంగమంలో స్నానం, పడవపై విహారం, హనుమాన్ మందిరం, అక్షయ్ వాత్, పాటల్పురి ఆలయాల దర్శనం చేయించడం వంటి పనులు సిబ్బంది చూసుకోవాల్సి ఉంటుంది. తువాలు, అండర్ గార్మెంట్స్, చెప్పులు, దువ్వెన, అద్దం, షాంపూ, ఆయిల్ బాటిల్, ఘాట్ వద్ద వినియోగానికి ఒక బెడ్‌షీటు వంటివి అందుబాటులో ఉంచాలి. హోటల్, సర్క్యూట్ హౌస్ వంటి సదుపాయాలు కల్పించాలి.బంజల్ పర్యటనకు సంబంధించిన ఆదేశాలు ఆన్‌లైన్‌లో వెలుగుచూడటంతో ఈ వ్యవహారం సంచలనమైంది. కేంద్ర వెంటనే చర్యలకు దిగడం, షోకాజ్ నోటీస్ జారీచేయడంలో బంజల్ పర్యటన రద్దయింది. అయితే, అధికారిక పర్యటనలో ఇచ్చే స్థాయి ఉత్తర్వులనే తాము ఇచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ ఇండియా వర్గాలు చెబుతున్నాయి.ఎవరీ బంజల్బంజల్ 1987 బ్యాచ్ ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ అధికారి. ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ చేసారు. ఎంబీఏ కూడా చదివారు. ఇండియాలో టెలికామ్ నెట్‌వర్క్ నిర్వహణలో 34 ఏళ్ల అనుభవం ఉంది.

# ఏప్రిల్ 1 నుంచి ఈ20 పెట్రోల్ విక్రయం తప్పనిసరి- కేంద్రం కీలక ఆదేశం

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 2026 ఏప్రిల్ 1 నుంచి 20శాతం వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20), కనీసం రిసెర్చ్ ఆక్టేన్‌నంబర్ (ఆర్ఓఎన్) 95 కలిగిన ఇంధనాన్ని మాత్రమే విక్రయించాలని కేంద్రం ఆదేశించింది. 2026 ఫిబ్రవరి 17న చమురు మంత్రిత్వశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్? (బీఐఎస్) నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, 20 శాతం వరకు ఇథనాలు మిశ్రమం, కనీసం రాన్ 95 కలిగిన పెట్రోల్?ను మాత్రమే చమురు సంస్థలు దేశవ్యాప్తంగా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో, కొన్ని నిర్దిష్ట ప్రాంతాలకు పరిమిత కాలంపాటు ఈ నిబంధన నుంచి




మినహాయింపు ఇచ్చే అధికారం కేంద్రానికి ఉంటుందని స్పష్టం చేసింది.ఇథనాల్ ఎందుకు కలపాలి?ఇథనాల్?ను చెరకు, మొక్కజొన్న, ఇతర ధాన్యాల నుంచి తయారు చేస్తారు. అందుకే దీనిని పునరుత్పాదక ఇంధన వనరు అని చెప్పవచ్చు. పైగా దీనిని దేశీయంగా తయారు చేయవచ్చు. సాధారణ పెట్రోల్ కంటే ఇది తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తుంది. దేశంలో చమురు దిగుమతులు తగ్గించడంతోపాటు, కాలుష్య ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్?ను తప్పనిసరి చేసింది. ఈ నిర్ణయం చెరకు, మొక్కజొన్న, సహా అగ్రికల్చర్ సర్‌ప్లస్‌కు డిమాండ్‌ను పెంచి, ప్రభావం?2023–25 నుంచి భారత దేశంలో తయారైన మెజారిటీ వాహనాలు ఈ20 ఇంధనంతో నడిచేలా రూపొందించారు. కనుక వాటికి ఎటువంటి ఉండవని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. నాకింగ్‌ను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది.

# ముంబైలో పెరుగుతున్న వాయు కాలుష్యం.. దిగజారిన గాలి నాణ్యత

**ముంబై:** దేశ రాజధాని ఢిల్లీతో పోటీపడుతూ వాణిజ్య రాజధాని ముంబైలో కూడా వాయుకాలుష్యం పెరిగిపోతోంది. రోజూ గాలి నాణ్యత పడిపోతోంది. ఈ విషయాన్ని తాజా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) నివేదిక తేల్చింది. ఇటీవల ఏక్యూఐ ఏకంగా కొన్నిచోట్ల 300 పాయింట్లు దాటింది. సాధారణంగా 50 లోపు ఉంటే ఆరోగ్యం. 51–100 వరకు ఉంటే ఫర్వాలేదు. కానీ, 100 దాటితే ఆందోళనకరం. అలాంటిది ముంబైలో ఏక్యూఐ వారం రోజులుగా 100 పైనే నమోదవుతోంది. ఈ నెల 17న 123, 18న 78, 19న 153, 20న 318, 21న 259, 22న 240, 23న 190, 24న 250 పాయింట్లుగా నమోదైంది. ఈ తరహాలో వాయు కాలుష్యం శీతాకాలంలో, ఢిల్లీలో నమోదవుతుంటుంది. అయితే, ఇప్పుడు ఇది ముంబైలోనూ మొదలవ్వడం ఆందోళనకరం. సాధారణంగా ముంబైలో చేపల వాసన, సముద్ర నీటి నుంచి వచ్చే ఉప్పు గాలి వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. కానీ, ఇప్పుడు అక్కడి ప్రజలు వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టడం, సిటీలో చెత్తను తగలబెట్టడం ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే నిర్మాణ రంగం నుంచి వచ్చే సన్నని ఇసుక, రోడ్లపై నుంచి లేచే మట్టి వంటివి కూడా వాయుకాలుష్యానికి కారణాలు. ముంబైలో బిల్డింగుల కూల్చివేతలు, కొత్తవి నిర్మించడాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. వీటికి సంబంధించి సిమెంట్, ఇసుక వంటి వ్యర్థాలు గాలిలో ఎక్కువగా కలిసిపోతున్నాయి.

# భారత్-పాక్ యుద్ధాన్ని ఆపకపోయి ఉంటే.. డొనాల్డ్ ట్రంప్ ఏం చెప్పారంటే


**అమెరికా :** గతేడాది భారత్-పాక్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన అణు యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి చెప్పుకున్నారు. అయితే ఆ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు కాస్త గందరగోళానికి తెరతీశాయి. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రాణాలు కోల్పోయి ఉండేవారని అర్థం వచ్చేలా మాట్లాడారు. అయితే ట్రంప్ చెప్పాలనుకున్నది అది కాదు అధికారంలోకి వచ్చిన పది నెలల్లో తాను ఎనిమిది యుద్ధాలను ఆపానని అమెరికా కాంగ్రెస్ 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ట్రంప్ చెప్పారు. ఆ సందర్భంగా భారత్-పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. 'పాకిస్థాన్ ప్రధాని



చెప్పారు.. నేను లేకపోతే 35 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోయేవారని' అని చెప్పాలనుకున్నారు. అయితే ఆయన మాటల మధ్య విరామం లేకపోవడంతో 'నేను లేకపోతే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోయేవారని 35 మిలియన్ల మంది చెప్పారు' అనే అర్థం ధ్వనించింది .ట్రంప్ మాటల నేపథ్యంలో చాలా గందరగోళం నెలకొందికాగా, ట్రంప్ వ్యాఖ్యలపై పాకిస్థాన్‌లో కూడా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధాన్ని ఆపాలని ప్రధాని షరీఫ్ వేడుకోవడంపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్ జరుగుతోంది. పాక్ పరువు తీసేలా ట్రంప్ మాట్లాడుతున్నా ఒక్కసారి కూడా ప్రధాని ఎందుకు స్పందించడం లేదని చాలా మంది అడుగుతున్నారు.

# శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!





"మహాశివరాత్రి" హిందువుల అతి ముఖ్యమైన పండగలలో ఒకటి. ఈ పర్వదినం పరమశివునికి ఎంతో ప్రీతికరమైన రోజు. అందుకే, ఈ పవిత్రమైన రోజున మహాశివుడిని నిష్టగా పూజిస్తే పాపాలన్నీ తొలగిపోయి, సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ రోజున శివ భక్తులంతా ఉపవాసం ఉండడం, జాగారం చేయడంతో పాటు అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే, ఈ సంవత్సరం మహాశివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం వస్తోంది. మరి, ఈ సందర్భంగా మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఎలాంటి నియమాలు పాటించాలి? శివపూజకు ఉత్తమ సమయం ఎప్పుడు? వంటి వివరాలను ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్?కుమార్ ఈవిధంగా వివరిస్తున్నారు.మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటంటే?

మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి మధ్యలో పరమేశ్వరుడు ఒక అగ్ని లింగంలా ఆవిర్భవించాడని శివపురాణం చెబుతోంది. శివరాత్రి నాడు శివుడు లింగరూపంలో ఉద్భవించడం వెనుక ఉన్న సందేశమేమిటంటే, శరీరమనే చీకటిలో ఆత్మ అనే వెలుతురును అందరూ దర్శించుకోవడం. అంటే, ఆత్మే సాక్షాత్తూ భగవత్ స్వరూపమన్న సత్యాన్ని తెలుసుకోవడం. అందుకే, మహాశివరాత్రి నాడు అందరూ ఇంట్లో దీపం పెట్టిన తర్వాత "జ్వాలాయ నమః జ్వాల లింగాయ నమః, ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః, పరమాయ నమః పరమలింగాయ నమః" అనే ఈ మూడు మంత్రాలు తప్పకుండా జపించాలంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. ఇవి జపించడం ద్వారా శివానుగ్రహం త్వరగా కలుగుతుందంటున్నారు. అలాగే, మహాశివరాత్రి రోజు అందరూ కొన్ని నియమాలు పాటించాని చెబుతున్నారు.

మహాశివరాత్రి నాడు పాటించాల్సిన నియమాలు :

సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించాలి. అలాగే, ఈరోజు కోపం తెచ్చుకోకూడదు. ప్రశాంతంగా ఉండాలి.

స్త్రీ, పురుషులు ఎవరితో మాట్లాడినా శివ శివ అని పిలవాలి. భార్యాభర్తలిద్దరూ మాట్లాడేటప్పుడు కూడా శివ శివ అంటూనే పిలుచుకోవాలి.మహాశివరాత్రి రోజు గురువును పూజించడం కూడా చాలా మంచిది. ఎందుకంటే శివపురాణంలో "షడ్ లింగ అర్చన" అని చెప్పారు. వాటిల్లో 'ఆకార లింగం' అని ఒకటి ఉంది. ఆకార లింగం అంటే, సాక్షాత్తూ గురువు శరీరమే అని శివపురాణం విద్యేశ్వరసంహితలో చెప్పారు. కాబట్టి, శివరాత్రి రోజు ఎవరైనా గురువు పాదాలకు నమస్కరించి, ఏమైనా పండ్లు సమర్పిస్తే, సాక్షాత్తూ శివుడికి నమస్కరించి, పండ్లు సమర్పించినట్లు అవుతుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. అలాగే, శివానుగ్రహం కలుగుతుందంటున్నారు.

అదేవిధంగా, ఈరోజు తప్పకుండా భస్మదారణ చేయాలి. ఈ భస్మాన్ని కూడా శివపురాణం విద్యేశ్వరసంహిత ప్రకారం పురుషులైతే తడి విభూతిని ధరించాలి. స్త్రీలు అయితే పొడి విభూతిని ధరించాలి. అలాగే, గృహస్థులు మోకాళ్ల పైభాగం వరకు మాత్రమే విభూతిని ధరించాలని చెబుతోంది శివపురాణం. అందుకే, అందరూ శివరాత్రి నాడు నుదుటి భాగం, భుజాలు, నాభి ప్రాంతం ఇలా మోకాళ్ల పై భాగం వరకు విభూతి పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు.

మహాశివరాత్రి అందరూ తప్పకుండా పాటించాల్సిన మరో నియమం ఉంది. అదేంటంటే, పండగ నాడు తెలుపు రంగు వస్త్రాలు ధరించడం, తెల్లని పుష్పాలతో శివ పూజ చేయడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహం త్వరగా పొందవచ్చంటున్నారు.అలాగే, నైవేద్యాలు కూడా తెల్లనివి సమర్పిస్తే శుభకరమంటున్నారు. అంటే, కొబ్బరి, కొబ్బరిఅన్నం, పాయసం వంటివి సమర్పించడం మంచిదంటున్నారు.

మహాశివరాత్రి స్పెషల్? : తెలంగాణలోని ఈ శైవక్షేత్రాల గురించి తెలుసా? - దర్శిస్తే ఎంతో పుణ్యంమహాశివుడిని ఎలా పూజించాలంటే?

శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు పార్థివ లింగ పూజ చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుదంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. పార్థివ లింగ పూజ అంటే, మట్టితో చేసి శివలింగాన్ని పూజించడం. ఆవు నెయ్యి కలిపిన మట్టితో చేసిన శివలింగం అయితే ఇంకా చాలా మంచిదంటున్నారు.మట్టి శివలింగానికి అభిషేకం, పూజ పూర్తి అయ్యాక మరుసటి రోజు లేదా ఆ తర్వాత రోజు ఇలా ఎప్పుడైనా సరే మీకు వీలైనప్పుడు ఆ శివలింగాన్ని నదిలో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయాలి. లేదా ఎక్కడైనా మొక్కల్లో వదిలిపెట్టాలి. ఇలా చేయడం ద్వారా సంపూర్ణమైన శివానుగ్రహం కలుగుతుందంటున్నారు.


మట్టి శివలింగానికి పూజ చేయడం కుదరని వాళ్లు ఏ శివలింగానికి అయినా పూజ చేయొచ్చు. ఏ ధాతువుతో చేసిన శివలింగాన్ని పూజించినా ఉత్తమ ఫలితాలు కలుగుతాయంటున్నారు.అలాగే, పదార్థ శివలింగానికి(బెల్లం, అన్నం, ఆవుపేడ, వెన్నతో ఇతర పదార్థాలతో చేసినవి) పూజ చేయడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు. ఒక్కో పదార్థ శివలింగాన్ని పూజించడం ద్వారా ఒక్కో రకమైన ఫలితం లభిస్తుందని శివపురాణం చెబుతోంది.శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు ఎవరైనా సరే మారేడు చెట్టు దగ్గర ఆవు పాలతో చేసిన పాయసాన్ని ఎవరైనా శివ భక్తుడికి పెట్టినట్లయితే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయని చెబుతున్నారు జ్యోతిష్యులు. అలాగే, మారేడు చెట్టు దగ్గర ఆవు నెయ్యితో దీపం పెట్టి ప్రదక్షిణలు చేస్తే చాలా మంచిదంటున్నారు.శివపూజకు ఈ సమయం చాలా మంచిది!

మహాశివరాత్రి అంటేనే సాయంత్రం ఆరు గంటల నుంచి ప్రారంభమై మర్నాడు సూర్యోదయం ఆరు గంటల వరకు ఉండే టైమ్ పరమ అద్భుతమైన సమయం. కాబట్టి, ఫిబ్రవరి 15 శివరాత్రి నాడు సాయంత్రం 6 నుంచి నెక్స్ట్ డే మార్నింగ్ 6 గంటల వరకు చేసే పూజకు ఎక్కువ శక్తి ఉంటుందంటున్నారు మాచిరాజు కిరణ్. అన్నింటికంటే గొప్ప సమయం శివుడు లింగరూపంలో అర్ధరాత్రి ఉద్భవించాడు కాబట్టి ఫిబ్రవరి 15, ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి 12 గంటల 40 నిమిషాల ప్రాంతంలో ఆ సమయానికి శక్తి మరింత ఎక్కువగా ఉంటుందంటున్నారు. ఆ సమయంలో మీరు ఏ ద్రవ్యం, నైవేద్యం, పుష్పాలతో శివ నామాన్ని జపిస్తూ అభిషేకం చేస్తే శివానుగ్రహం తొందరగా లభిస్తుందని చెబుతున్నారు. అలాగే, ఈ టైమ్?లో చేసే పూజలు అత్యంత శుభ ఫలితాలను ఇస్తాయంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్ కుమార్.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం- ఎక్కడ

# మీకూ తల వెనుక భాగంలో తరచూ నొప్పి వస్తుందా? జాగ్రత్త.. ఇది దేనికి సంకేతమంటే





తలనొప్పి సర్వసాధారణం. కొన్నిసార్లు నొప్పి తల ముందు భాగం మధ్యలో, కొన్నిసార్లు మొత్తం తలలో, ఇంకొన్ని సందర్భాల్లో తల వెనుక భాగంలో ఇలా రకరకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఈ తలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బిపి) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు. కాబట్టి అధిక రక్తపోటు, తలనొప్పి మధ్య సంబంధం ఏమిటి? ఇలా ఎందుకు జరుగుతుంది? దానిని ఎలా గుర్తించాలి? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్లోని కార్డియాలజీ విభాగం డాక్టర్ అజిత్ జైన్ దీని గురించి మాట్లాడుతూ.. ఎవరికైనా ఒకటి లేదా రెండుసార్లు అధిక రక్తపోటు సమస్య తలెత్తితే అది తల వెనుక భాగంలో నొప్పిని కలిగించదు. కానీ రక్తపోటు 180/120 ఎఎంస్త్ర కంటే ఎక్కువగా పెరిగితే ఖచ్చితంగా తలనొప్పికి కారణమవుతుంది. ఈ పరిస్థితిని వైద్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. రోగిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి. కొన్ని సందర్భాల్లో రక్తపోటులో స్వల్ప పెరుగుదల కూడా తల వెనుక భాగంలో నొప్పిని కలిగిస్తుందితలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బిపి) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు..అధిక రక్తపోటు వల్ల కలిగే తలనొప్పి ఎలా ఉంటుంది?తల వెనుక భాగంలో నొప్పి, భారంగా ఉంటుంది.తలనొప్పితో పాటు అస్పష్టమైన చూపు కూడా ఉంటుంది.

తలతిరగడవాంతులుతల వెనుక భాగంలో నొప్పికి కారణమేమిటి?

సాధారణంగా రక్తపోటు పెరిగినప్పుడు.. అది మెదడులోని రక్త నాళాలపై ఒత్తిడి తెస్తుంది. దీనివల్ల తలనొప్పి వస్తుంది. చాలా సందర్భాలలో తల వెనుక భాగంలో తరచుగా నొప్పి వస్తుంది. కానీ చాలా సందర్భాలలో తల నొప్పి ఉండకపోవచ్చు. అధిక రక్తపోటు లక్షణాలను సులభంగా గుర్తించడంలో విఫలం చెందడం వల్ల సమస్య తీవ్రతరం అవుతుంది. కానీ ఇలా విస్మరిండం అంత మంచిది కాదు. తల వెనుక భాగంలో నొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

# 17 లక్షల ఏళ్ల క్రితం నిర్మించిన 'రామసేతు'- ఇప్పటికీ సముద్రం అడుగున ఉందా?



ఫిబ్రవరి 13, శుక్రవారం విజయ ఏకాదశి. త్రేతాయుగంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం ఇదే రోజున శ్రీరాముడు లంకానగరంపై దండెత్తడానికి బయల్దేరాడు. శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం ఇదే రోజున సముద్రపై శ్రీరాముడు వానరసేన సహాయంతో నిర్మించిన రామసేతు పూర్తయింది. ఈ సందర్భంగా పురాణాలలో వివరించిన రామసేతు నిజంగా ఉందా? లేకుంటే ఇది కల్పన మాత్రమేనా! పురాణాలు ఏమి చెబుతున్నాయి? శాస్త్రజ్ఞులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర షయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

శ్రీరామ వనవాసంత్రేతాయుగంలో దశరథ మహారాజు జ్యేష్ఠ పుత్రుడైన శ్రీరాముడు పితృవాక్య పరిపాలన కోసం 14 సంవత్సరాలు తన ధర్మపత్ని సీతాదేవి, ప్రియ సోదరుడు లక్ష్మణునితో కలిసి వనవాసానికి వెళ్తాడు. దండకారణ్యంలో జనస్థానంలో రావణాసురుడు మాయోపాయంతో సీతాదేవిని అపహరిస్తాడు. సీతాదేవిని అన్వేషిస్తూ శ్రీరాముడు అనేక ప్రాంతాలు తిరుగుతూ కిష్కింధకు చేరుతాడు. అక్కడ వానర రాజు సుగ్రీవునితో మైత్రి చేసుకుని వానర వీరుడు ఆంజనేయుని సహాయంతో సీతమ్మ జాడను కనిపెడతాడు.

రామసేతు నిర్మాణంలంకలో రావణుని చెరలో ఉన్న సీతాదేవిని క్షేమంగా తిరిగి తీసుకు రావడం కోసం శ్రీరాముడు వానర సేన సహాయంతో సముద్రంపై వారధి నిర్మిస్తాడు. అదే రామసేతు! త్రేతాయుగంలో మాఘ బహుళ ఏకాదశి రోజు ఈ వారధి నిర్మాణం పూర్తయి రాముడు లంకపై దండెత్తడానికి బయలుదేరుతాడు. అందుకే ఈ ఏకాదశికి విజయ ఏకాదశి అని పేరు వచ్చింది. అయితే రాముడు నిర్మించిన రామసేతు ఇప్పటికీ సముద్రం అడుగున భద్రంగా ఉండటాన్ని గమనించవచ్చు. ఇందులో వాస్తవేలేమిటో ఇప్పుడు చూద్దాం.

రామసేతు ఉనికి నిజమే!తమిళనాడులోని రామేశ్వరంకు సమీపంలోని పంబన్ దీవికి, శ్రీలంకలోని మన్నార్ దీవికి మధ్య సముద్రంలో ఉండే వంతెన రామసేతు. భారతీయులు దీనిని రామసేతు అని పిలిస్తే, శ్రీలంక ప్రజలు మాత్రం అడాంగ పాలం అని అంటారు. దీనినే ఆడమ్స్ బ్రిడ్జి అని కూడా పిలుస్తారు. పురాణాల ప్రకారం రామాయణంలోని యుద్ధకాండలో రామసేతు ప్రస్తావన ఉంది. ఈ వారధి వయసు 17 లక్షల సంవత్సరాల ఉండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారుసముద్రగర్భంలో రామసేతుక్రీస్తుశకం 9వ శతాబ్దం వరకు పర్షియన్లు ఈ వంతెనను 'సేతు బంధై' అని పిలిచేవారు.

రామేశ్వరంలోని ఆలయ రికార్డుల ప్రకారం 1480 వరకు తుఫాను వల్ల ధ్వంసమయ్యే వరకు సముద్ర మట్టానికి పైన ఉండేది. తరువాత ఇది సముద్రంలో మునిగి పోయింది.శాస్త్రవేత్తలు ఏమంటున్నారు?

ఇస్రోకు చెందిన జోధ్‌పూర్, హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల ప్రకారం భారత్, శ్రీలంక మధ్య రామసేతు కాల్పనికం కాదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రకటించింది. ఎందరో హిందువుల విశ్వాసానికి ఇది ఊతమిచ్చింది.సున్నపురాతి నిర్మాణంభారత్‌లోని తమిళనాడు శ్రీలంక మధ్య 29 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ వంతెన ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్లు నిర్ధారించారు. రామేశ్వరం ద్వీపానికి ఆగ్నేయంగా ఉన్న ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయవ్య దిశ వరకు విస్తరించి ఉందని తెలిపింది. దీనిని సున్నపురాతితో నిర్మించారని, ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగిందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

విజయ సిద్ధిశ్రీరాముడు స్వయంగా నిర్మించిన రామసేతు దర్శించడానికి ప్రస్తుతం వేలాది మంది యాత్రికులు రామేశ్వరం ద్వీపానికి తరలి వెళు న్నారు. ఈ విజయ ఏకాదశి రోజు శ్రీరాముడు నిర్మించిన రామసేతును దర్శించినా, స్మరించినా విజయం ప్రాప్తిస్తుందని విశ్వాసం.

జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# రాష్ట్ర సూక్ష్మజీవిగా 'బ్యాసిలస్ సబ్టిలస్' - దీన్ని చికిత్సలో ఎలా ఉపయోగిస్తారో తెలుసా?



జాతీయ, రాష్ట్ర పక్షులు, జంతువులను చూశాం. కేరళ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి బ్యాసిలస్ సబ్టిలస్ అనే బ్యాక్టీరియాను 'రాష్ట్ర సూక్ష్మజీవి' ప్రకటించింది. మంచి సూక్ష్మజీవులపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ చర్యను చేపట్టింది. దేశంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో సూక్ష్మజీవుల పాత్రపై శాస్త్రీయంగా అధ్యయనం చేసి, వాటి ఫలితాలను సమాజహితానికి అందుబాటులోకి తీసుకురావడానికి సెంటర్ ఆఫ్ ఎక్స్?లెన్స్ ఇన్ మైక్రోబయోమ్?ను కూడా ప్రారంభించింది. ఈ క్రమంలో బ్యాసిలస్ సబ్టిలస్ అంటే ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం!సూక్ష్మజీవులు అనగానే ఎక్కువ మందికి వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్?లే గుర్తొస్తుంటాయి. కానీ, కంటికి కనిపించకపోయినా మానవులకు, ప్రకృతికి ఇతోధికంగా సేవలు అందించే 'మంచి బ్యాక్టీరియా' కూడా ఉంటుంది. నిజానికి, పర్యావరణంలో హానికారక బ్యాక్టీరియా 1 శాతం లోపే. మిగతా 99 శాతం, ప్రయోజనకరమైనవో, తటస్థమైనవో కావడం గమనార్హం. భారత్?కు ఇప్పటికే ల్యాక్టోబ్యాసిలస్ బల్గేరికస్?ను జాతీయ సూక్ష్మజీవిగా ప్రకటించింది. ఒక రాష్ట్రం కూడా ఆ బాటలో పయనించడం ఇదే మొదటిసారి.ఏమిటీ బ్యాసిలస్ సబ్టిలస్? :కేరళ ప్రభుత్వం ఎంచుకున్న బ్యాసిలస్ సబ్టిలస్ సూక్ష్మజీవి, నేలలో, మానవ పేగుల్లో ఎక్కువగా ఉంటుంది. ఇది కడ్డీ ఆకృతిలో ఉండే గ్రామ్ పాజిటివ్ రకం బ్యాక్టీరియం. ప్రకృతి, ఆరోగ్యంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

ఈ సూక్ష్మజీవి తీవ్ర వేడి, అతినీలలోహిత రేడియోధార్మికత, అత్యంత ప్రతికూలంగా ఉండే రోదసి వాతావరణాన్ని తట్టుకోగలదు. ఏకంగా ఆరేళ్ల పాటు అంతరిక్షంలో మునుగడ సాగించడం ద్వారా ఒక రికార్డు సృష్టించింది. అమెరికా ఉపగ్రహంపై ఇది అన్నేళ్లపాటు జీవించింది. మొక్కలకూ ఇది ప్రోబయాటిక్?గా ఉపయోగపడుతుంది. శిలీంద్రాలు, బ్యాక్టీరియా నుంచి రక్షణ కల్పిస్తుంది. వృద్ధిని పెంపొందిస్తుంది. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.మానవుల, జంతువుల ప్రోబయోటిక్స్?కు ఇది సురక్షితమైందని వెల్లడైంది.

రైబోఫ్లావిన్ వంటి విటమిన్లు, యాంటీబయాటిక్స్ వంటి వాటి ఉత్పత్తికి దీన్ని ఉపయోగిస్తుంటారు.బయోటెక్నాలజీలో దీన్ని విరివిగా వాడుతుంటారు. పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ఉంటుంది.

అమైలేజ్?లు, ప్రొటియాజెస్ వంటి 60 శాతం వాణిజ్య ఎంజైమ్?ల ఉత్పత్తిలో దీని ప్రమేయం ఉంటుంది.

కొన్ని రకాల బ్యాసిలస్ సబ్టిలస్?ను సెల్ఫ్ హీలింగ్ కాంక్రీటులో ఉపయోగిస్తారు. అక్కడ అవి క్యాల్షియం కార్బొనేట్?ను ఉత్పత్తి చేయడం ద్వారా పగుళ్లను నింపుతాయి.

రైబోఫ్లావిన్ వంటి విటమిన్లు, యాంటీబయాటిక్స్ వంటి వాటి ఉత్పత్తికి దీన్ని ఉపయోగిస్తుంటారు.బయోటెక్నాలజీలో దీన్ని విరివిగా వాడుతుంటారు. పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ఉంటుంది.

అమైలేజ్?లు, ప్రొటియాజెస్ వంటి 60 శాతం వాణిజ్య ఎంజైమ్?ల ఉత్పత్తిలో దీని ప్రమేయం ఉంటుంది.

కొన్ని రకాల బ్యాసిలస్ సబ్టిలస్?ను సెల్ఫ్ హీలింగ్ కాంక్రీటులో ఉపయోగిస్తారు. అక్కడ అవి క్యాల్షియం కార్బొనేట్?ను ఉత్పత్తి చేయడం ద్వారా పగుళ్లను నింపుతాయి.

ప్రయోజనకర సూక్ష్మజీవులు : సూక్ష్మజీవులతో ఫెర్మెంటేషన్ టెక్నాలజీ మార్కెట్ విలువ భారత్?లో రూ. 40 వేల కోట్ల మేర ఉండొచ్చని అంచనా. 2030 నాటికి అది రూ. 72 వేల కోట్లకు పెరొగొచ్చని హొరైజన్ గ్రాండ్? వ్యూ రీసెర్చ్ పేర్కొంది. యాంటీబయోటిక్స్, టీకాలు, ఎంజైమ్?లు, ఔషధాల్లో వాడే ఏపీఐల ఉత్పత్తికి ఉపయోగించే బ్యాక్టీరియా ఫెర్మెంటేషన్ దీనికి అదనం. బయోఫర్టిలైజర్లు, బయోపెస్టిసైడ్ల ఉత్పత్తికి కూడా బ్యాక్టీరియాను వాడుతుంటారు. ఈ

ప్రయోజనకర సూక్ష్మజీవులు : సూక్ష్మజీవులతో ఫెర్మెంటేషన్ టెక్నాలజీ మార్కెట్ విలువ భారత్?లో రూ. 40 వేల కోట్ల మేర ఉండొచ్చని అంచనా. 2030 నాటికి అది రూ. 72 వేల కోట్లకు పెరొగొచ్చని హొరైజన్ గ్రాండ్? వ్యూ రీసెర్చ్ పేర్కొంది. యాంటీబయోటిక్స్, టీకాలు, ఎంజైమ్?లు, ఔషధాల్లో వాడే ఏపీఐల ఉత్పత్తికి ఉపయోగించే బ్యాక్టీరియా ఫెర్మెంటేషన్ దీనికి అదనం. బయోఫర్టిలైజర్లు, బయోపెస్టిసైడ్ల ఉత్పత్తికి కూడా బ్యాక్టీరియాను వాడుతుంటారు. ఈ
పరిశ్రమలో ప్రధానంగా ల్యాక్టోబ్యాసిలస్, బైఫిడోబ్యాక్టీరియం, బ్యాసిలస్ రకాలపై ఆధారపడుతుంటారు.చికిత్సల్లో : సూక్ష్మజీవులు ఆధారిత చికిత్సలు కూడా వేగంగా వృద్ధి చెందుతున్నాయి. ఇందులో ఒక వ్యక్తి పేగుల్లోని బ్యాక్టీరియాను విశ్లేషించి, వాటి ఆధారంగా చికిత్సలను అందిస్తున్నారు. ఈ చికిత్సల్లో, ప్రయోజనకర బ్యాక్టీరియాను ప్రోది చేసి, హానికరమైన వాటిని తగ్గిస్తున్నారు. మానవ శరీరంలో 100 లక్షల కోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. అందులో 85 శాతం ప్రయోజనకరమైనవే.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

గురువారం,
ఫిబ్రవరి 26, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# నాలగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ సంక్షోభం !

ప్రపంచంలో ఏ యుద్ధాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్‌స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్ధాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్ధాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్‌స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్ధానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు.





క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్థమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

---



## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### రామావతారంలో హనుమంత వాహన సేవలో నారసింహుడు


**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి25:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు. రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తర మాడవీధుల్లో ప్రత్యేకమైన కల్యాణ వేదికను సిద్ధం చేశారు. వీవీఐపీ, వీఐపీ, ఇతర భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపైన పలు ప్రాంతాల్లో ఎల్ ఈ డీ స్క్రీన్లను ఉంచారు. ఈ సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసు

### - శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్

**కొలంబొ,ఫిబ్రవరి25:** 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున రాజధాని శివారులో రిటైర్డ్ మేజర్ జనరల్ సురేష్ సల్లేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈస్టర్ ఆదివారం పేలుళ్లకు కుట్ర పన్నడం, సహాయం చేయడం మరియు ప్రోత్సహించినందుకు ఆయనను అరెస్ట్ చేశారని అన్నారు. గోటబయ రాజపక్స అధ్యక్షుడైన తర్వాత 2019లో స్టేట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎస్ఐఎస్) చీఫ్‌గా సురేష్ పదోన్నతి పొందారని, ఆత్మాహుతి బాంబుదాడులకు సహకారం అందించారని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సురేష్ ఇస్లామిక్ బాంబర్లతో సంబంధం కలిగి ఉన్నాడని, దాడికి ముందు వారిని కలిశారని బ్రిటన్ మీడియా 2023లో వెల్లడించింది. ఆ ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికలను రాజపక్సకు అనుకూలంగా ప్రభావితం చేసేందుకు ఈ దాడిని కొనసాగించేందుకు ఆయన అనుమతించాడని ప్రజావేగు ఒకరు మీడియాకు తెలిపారు. 2019లో ఈస్టర్ పండుగ సమయంలో దేశవ్యాప్తంగా జరిగిన బాంబు పేలుళ్లలో 45మంది విదేశీయులు మరణించగా, 500మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే.



## సముచిత పిలుపు




ప్రపంచ దేశాలన్నింటినీ దోచుకుంటూ, పెత్తనం సాగిస్తున్న అమెరికాకు వ్యతిరేకంగా టారిఫ్ బాధిత దేశాలన్నీ ఐక్యంగా పోరాడాలన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా పిలుపు అత్యంత సముచితం. ఐదు రోజుల భారత్ పర్యటనలో వాణిజ్యం రెట్టింపు చేసుకోవాలని బ్రెజిల్, భారత్ నిర్ణయించడం శుభ పరిణామం. ఎఐ సదస్సుకు హాజరైన ఆయనతో ఖనిజాలు, ఉక్కు, మైనింగ్, డిజిటల్ సహకారం, వాణిజ్యం, ప్రాదేశిక సార్వభౌమాధికారం, రేర్ ఎర్త్స్, శిలాజ ఇంధనాలు తదితర అంశాలకు సంబంధించి మనదేశం పలు ఒప్పందాలు చేసుకుంది. ఈ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు మనదేశంతోపాటు అభివృద్ధి చెందుతున్న దేశాలు అనుసరించాల్సిన పాత్రకు సంబంధించి ఒక సందేశాన్ని పంపాయి. బలవంతుడైన యజమానితో కార్మికులంతా ఐక్యమై చర్చలు జరిపితే విజయం సాధించడం సులభం. అగ్రరాజ్యం అమెరికా పట్ల కూడా అదే వైఖరి అనుసరిం చాలని కార్మిక నేతగా, బ్రెజిల్ అధ్యక్షుడిగా ఆయన చేసిన సూచన భారత్ సహా అభివృద్ధి చెందుతున్న దేశాలన్నింటికీ ఉపయోగకరం. గ్రేట్ ఫ్రెండ్, గుడ్ ఫ్రెండ్, శాంతి దూత... ట్రంప్ నాయకత్వంలో శాంతి, సంపద, స్థిరత్వం సాధ్యమవుతుందంటూ పొగడ్తలు కురిపించే, ట్వీట్లు చేసే ప్రధాని మోడీ ఇకనైనా లొంగుబాటు ధోరణికి స్వస్తి పలకడం భారత్ ప్రయోజనాలకు అత్యవసరం.అమెరికా అత్యధికంగా యాభై శాతం సుంకాలను బ్రెజిల్‌తోపాటు మనదేశంపై విధించింది. దీనిపై ఇరు దేశాలు స్పందించిన తీరు భిన్నంగా ఉంది. అమెరికా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నందున వేచి చూసే ధోరణిని భారత్ మినహా బ్రిక్స్ దేశాలన్నీ అనుసరించాయి. 1977 నాటి అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఇఇపిఎ) కింద గత ఏడాది ఏప్రిల్ నుంచి సుంకాలు విధిస్తున్న ట్రంప్ చర్యలు చెల్లబోవని అమెరికా సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పు ఇవ్వడం ప్రపంచానికి ఊరటనిచ్చింది. ఈ తీర్పును వమ్ము చేయాలనే ఉద్దేశంతో ట్రంప్ అన్ని దేశాలపై సెక్షన్ 122 కింద 15 శాతం అదనపు సుంకాలు విధించారు. ఈ తీర్పు వచ్చే వరకూ వేచివుండకుండా అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం మన దేశ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తోంది. అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తే మనదేశంలో సుంకాలేవీ లేకుండానే అమెరికా సరుకులు విక్రయించేలా గేట్లు బార్లా తెరిచేందుకు మోడీ ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం అవమానకరం.అమెరికన్ ఉత్పత్తులపై 30 నుంచి 35 శాతం విధిస్తున్న సుంకాలను వెనక్కి తీసుకుంది. మూడు నుంచి ఐదు శాతం సుంకం పరిధిలోని భారత ఉత్పత్తులకు పద్దెనిమిది శాతం సుంకం విధించేందుకు అమెరికాతో ఒప్పందం చేసుకుని, ఇదే అతి పెద్ద విజయంగా కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. జీరో శాతం సుంకాల వల్ల వ్యవసాయరంగం, డెయిరీపై ఆధారపడిన మనదేశ రైతులు రోడ్డున పడతారు. ఓ రెండు వారాలు ఆగివుంటే అవమానకరంగా అమెరికా షరతులను అంగీకరించే పని లేకుండానే పదిహేను శాతం సుంకాలతో ఒప్పందం కుదుర్చుకునేందుకు అవకాశం ఉండేది. యుఎస్ఎ సుప్రీంకోర్టు తీర్పును పరిశీలిస్తున్నామని మనదేశంతోపాటు ఒప్పందాలు చేసుకున్న అనేక దేశాలు ప్రకటించాయి.'ఆటలాడొద్దు'అంటూ ట్రంప్ తాజాగా ప్రపంచ దేశాలనుద్దేశించి అవమానకరంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. 27 దేశాల యూరోపియన్ యూనియన్ ఐక్యంగా ట్రంప్ ఏకపక్ష టారిఫ్‌లను ఎదుర్కొన్న తీరు కూడా మోడీ నేతృత్వంలోని ప్రభుత్వంలో మార్పు తేలేకపోవడం సిగ్గుచేటు. స్వాతంత్ర్యానంతరం స్వతంత్రంగా అలీన విధానాన్ని తీసుకుని వందకు పైగా దేశాలకు భారత్ నాయకత్వం వహించింది. ఆ వారసత్వాన్ని నిలబెట్టుకోకుండా అమెరికాకు సాగిలపడటం వల్ల ఎటువంటి మినహాయింపులు పొందలేకపోతున్నది. అన్నదాతలకు, పశు పాలకులకు ఎటువంటి నష్టం కలగనివ్వబోమని పార్లమెంట్‌లో గంభీర ఉపన్యాసం ఇచ్చిన మోడీ ఆ మాటను నిలబెట్టుకోవడం అత్యవసరం. అమెరికా ముందు సాగిలపడి చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకుని, కొత్తగా ఒప్పందం చేసుకోవాలి. అందుకు చర్యలు తీసుకునేలా కేంద్రం మెడలు వంచేందుకు ప్రజలంతా సమాయత్తం కావాలి.

# బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి

**బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి**
**జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**
**రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు**
**-- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్:**జిల్లాలో బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాల వినియోగం, రోడ్డు ప్రమాదాలు వంటి సామాజిక సమస్యలను సమూలంగా నిర్మూలించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం అమలు, రహదారి భద్రత, బాల కార్మికుల సంరక్షణ, మున్సిపల్ అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.బాల్యవివాహాలపై కఠిన చర్యలు గత సంవత్సరం 45, ఈ ఏడాది ఇప్పటివరకు 2 బాల్యవివాహాలను అడ్డుకున్నామని కలెక్టర్ తెలిపారు. బాల్య వివా హాల సమాచారం అందిన వెంటనే సంక్షేమ, పోలీసు, విద్యా శాఖలు సమన్వయంతో వెళ్లి అడ్డుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, నిర్ణీత వయస్సు వచ్చే వరకు వివాహం జరపబోమని ధృవీకరణ పత్రాలు తీసుకోవాల న్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బాలబాలికలకు విద్యను అందించడంతో పాటు పాఠశాల ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన చర్యలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలన జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. గంజాయి, నాటు సారా వంటి నిషేధిత పదార్థా లపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రత జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. జీబ్రా క్రాసింగ్‌లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.బాల కార్మికుల నిర్మూలన ఆపరేషన్ ముస్కాన్ కింద బాల కార్మికులను గుర్తించి సంరక్షణ కల్పించాలని సూచించారు. రక్షించిన పిల్లలను విద్యాసంస్థల్లో చేర్పించి పునరావాసం కల్పించాలని, బాల కార్మికులను నియమించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై పీసీ, పిఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనధికార ఆర్ఎంపీలను గుర్తించి, ప్రథమ చికిత్సకు మించి చికిత్సలు చేయకుండా నియంత్రించాలని సూచించారు.అలాగే అన్ని మున్సిపాలిటీల్లో వీధిదీపాల సమస్యలు లేకుండా చూడాలని, మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నిరోధంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని చెప్పారు.




సమాచారం అందిన వెంటనే స్పందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం “బాలవివాహ ముక్త భారత్” కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# రోజూ పరగడుపునే 30 రోజుల పాటు కొబ్బరినీళ్లను తాగితే కలిగే లాభాలు ఇవే..!




నిద్ర లేచిన తరువాత కొందరు నీరు తాగుతూ ఉంటారు. కొందరు టీ లేదా కాఫీ తాగుతారు. అయితే నీరు లేదా కెఫిన్ కు బదులుగా కొబ్బరి నీరు తాగితే ఏమవుతుందో మీకు తెలుసా. ఉదయం నిద్ర లేచిన తరువాత శరీరం డీహైడ్రేటెడ్ గా ఉంటుంది. కొబ్బరినీళ్లల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి.నిద్ర లేచిన తరువాత కొందరు నీరు తాగుతూ ఉంటారు. కొందరు టీ లేదా కాఫీ తాగుతారు. అయితే నీరు లేదా కెఫిన్ కు బదులుగా కొబ్బరి నీరు తాగితే ఏమవుతుందో మీకు తెలుసా. ఉదయం నిద్ర లేచిన తరువాత శరీరం డీహైడ్రేటెడ్ గా ఉంటుంది. కొబ్బరినీళ్లల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. కనుక శరీరం త్వరగా హైడ్రేట్ అవుతుంది. దీంతో శరీరంలో ద్రవ్య సమతుల్యత మెరుగుపడుతుంది. ఉదయం పూట కొబ్బరి నీరు తాగడం వల్ల అలసట తక్కువగా ఉంటుందని కూడా వైద్యులు చెబుతున్నారు. అలాగే కొబ్బరి నీరు పొట్టకు తేలికగా ఉంటుంది. ఉదయం తీసుకోవడం వల్ల ఒత్తిడి లేకుండా జీర్ణవ్యవస్థను మేల్కొలపడానికి ఇది సహాయపడుతుంది. ఉబ్బరం తక్కువగా ఉండడంతో పాటు ప్రేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా కొబ్బరి నీరు కణాల హైడ్రేషన్ ను ప్రోత్సహిస్తుంది. ఆక్సిజన్, పోషకాలు శరీరమంతా సమర్థవంతంగా సరఫరా కావడంలో సహాయపడుతుంది. దీని వల్ల శక్తి రోజంతా స్థిరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.చర్మం, జుట్టు ఆరోగ్యానికి..కొబ్బరి నీరు సహజంగానే పొటాషియంను ఎక్కువగా కలిగి ఉంటుంది. ఇది సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. కాలక్రమేణా రక్తపోటు స్థాయిలు పెరగకుండా ఇది సహాయపడుతుంది. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినని వారు కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి తగినంత పొటాషియం అంది రక్తపోటు స్థాయిలు పెరగకుండా ఉంటాయి. కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు ఖనిజాలు కూడా ఎక్కువగా అందుతాయి. దీంతో చర్మం, జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం, పెదవులు పొడిబారడం వంటి సమస్యలు తగ్గుతాయి. కొబ్బరినీరు తాగడం వల్ల బరువు తగ్గవచ్చా వంటి సందేహాలు కూడా చాలా మందికి వస్తూ ఉంటాయి. అయితే ఇది స్వయంగా కొవ్వును కరిగించదని కానీ కొబ్బరి నీటిని తాగడం వల్ల ఉదయం అల్పాహారం తీసుకునే మోతాదు తగ్గడంతో పాటు చక్కెర పానీయాలు తీసుకోవాలనే కోరిక కూడా తగ్గుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొబ్బరి నీటిని తాగడం వల్ల హైడ్రేషన్ మెరుగుపడుతుంది. దీంతో ఆకలి సంకేతాలు పరోక్షంగా మారుతాయి. దీంతో చక్కటి సమతుల్య ఆహారాన్ని ఎంచుకునే వీలు ఉంటుంది.మితంగానే తీసుకోవాలి..కొబ్బరి నీరు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వీటిని కూడా మితంగానే తీసుకోవాలి. ఎక్కువ పొటాషియం స్థాయిలతో బాధపడే వారు మూత్రపిండాల సమస్యలతో బాధపడే వారు, డయాబెటిస్ తో బాధపడే వారు ఈ నీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. రోజూ ఒక గ్లాస్ ( 200 -- 250 ఎమ్ఎల్) మోతాదులో మాత్రమే తీసుకోవాలి. రోజూ క్రమం తప్పకుండా 30 రోజుల పాటు తీసుకోవడం వల్ల హైడ్రేషన్ తో పాటు జీర్ణక్రియ మెరుగుపడడం, చర్మఆరోగ్యం మెరుగుపడడాన్ని గమనించవచ్చు. చక్కెర కలిగిన శీతల పానీయాలు, జ్యూస్ ల కంటే కొబ్బరి నీరు ఎల్లప్పుడూ ఒక ఉత్తమమైన ఎంపిక అని వైద్యులు సూచిస్తున్నారు.

# ఉమ్మడి కొందుర్గ్ మండలంలో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్








**షాద్ నగర్ ఫిబ్రవరి25:**షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొందుర్గ్ మండలంలో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందిస్తూ, వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితాన్ని విజయవంతంగా ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆనందాలలో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జిల్లెల వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, కౌన్సిలర్లు పిన్నమోని గోపాల్, శివ ఎస్పీ, సర్పంచులు రవి, సుమలత వెంకట్రాములు, మాజీ సర్పంచులు గోవిందు అశోక్, చంద్రశేఖర్, రాజు నాయక్, మాజీ ఎంపీటీసీలు మాణయ్య, రమేష్, నాయకులు నర్సింగరావు, సత్య ప్రమోద్, జిల్లేడు వెంకటేష్, కొండి యాదయ్య, రామచంద్రయ్య, కన్న మల్లేష్, శేఖర్, పాండు, సలీం, జంగరాజ్, సున్నాల శ్రీను, ధీమ గణేష్, చంద్రశేఖర్, మోతిలాల్ నాయక్, రమేష్, లక్ష్మణ్, నర్సింలు, ఇస్మాయిల్, జహంగీర్, నరేష్, చందు గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి..!



కొల్లాజెన్ అనేది మానవ శరీరంలో అత్యధికంగా ఉండే ఒక ముఖ్యమైన నిర్మాణ ప్రోటీన్. చర్మం, ఎముకలు, స్నాయువులు, మృదులాస్థి, రక్తనాళాలకు బలం, సాగే గుణాన్ని, నిర్మాణ మద్దతును అందించడంలో ఇది ఎంతో సహాయపడుతుంది. గ్లైసిన్, ప్రోలిన్, హైడ్రాక్సీప్రోలిన్ వంటి అమైనో ఆమ్లాలతో తయారవుతుంది.కొల్లాజెన్ అనేది మానవ శరీరంలో అత్యధికంగా ఉండే ఒక ముఖ్యమైన నిర్మాణ ప్రోటీన్. చర్మం, ఎముకలు, స్నాయువులు, మృదులాస్థి, రక్తనాళాలకు బలం,సాగే గుణాన్ని, నిర్మాణ మద్దతును అందించడంలో ఇది ఎంతో సహాయ పడుతుంది. గ్లైసిన్, ప్రోలిన్, హైడ్రాక్సీప్రోలిన్ వంటి అమైనో ఆమ్లాలతో తయారవుతుంది. చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేయడంలో,కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఎముక లను బలంగా తయారు చేయడంలో, గాయాలు త్వరగా మానడంలో కొల్లాజెన్ కీలక పాత్ర పోషిస్తుంది.చాలా మంది యవ్వనంగా కనిపించడానికి, చర్మంపై ముడతలు రాకుండా ఉండడా నికి కొల్లాజెన్ సప్లిమెంట్స్ ను ఉపయోగిస్తూ ఉంటారు. అలాగే వయసు పైబడే కొద్ది కొల్లాజెన్ ఉత్పత్తి కూడా తగ్గుతూ ఉంటుంది. అయితే సప్లిమెంట్స్ పై ఆధారపడే అవసరం లేకుండా సహజంగా లభించే ఆహారాల ద్వారా కూడా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచకోవచ్చు. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే చిట్కాల గురించి, సహజ ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.విటమిన్ సి ఉండే ఆహారాలు..విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చు. సిట్రస్ పండ్లు, ఉసిరి, బెర్రీలు, కివి, బెల్ పెప్పర్ వంటి పండ్లను తీసుకోవడం వల్ల అమైనో యాసిడ్లు కొల్లాజెన్ గా మారతాయి. వాతావరణ కాలుష్యం, ఎండ కారణంగా చర్మ కణాలు దెబ్బతినకుండా కాపాడడంలో కొల్లాజెన్ ఎంతో సహాయపడుతుంది. గుడ్లు, ధాన్యాలు, పాల ఉత్పత్తులు, చేపలు, లీన్ ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా కొల్లాజెన్ ఉత్పత్తిని సహజంగా పెంచుకోవచ్చు. అలాగే జింక్, రాగి వంటి ఖనిజాలు కూడా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. గింజలు, నట్స్, హోల్ గ్రెయిన్స్, కోకోవా, సెల్‌ఫిష్ వంటి ఆహారాల్లో ఈ ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఆహారాలను తీసుకోవడం ద్వారా చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.యూవీ కిరణాలు తగలకుండా..అంతేకాకుండా చర్మానికి ఎక్కువగా యూవీ కిరణాలు తాకడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. కనుక బయటకు వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ వాడడం, చర్మానికి నేరుగా ఎండ తగలకుండా కప్పుకోవడం వంటివి చేయాలి. ఇక శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండేలా చూసుకోవాలి. నీరు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచదు కానీ చర్మ కణాలకు పోషకాలు సరిగ్గా అందేలా చేయడంలో, కొల్లాజెన్ పనితీరును పెంచడంలో సహాయపడుతుంది. నీరు తాగడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. అదే విధంగా తగినంత నిద్ర కూడా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుం దని చెప్పవచ్చు. నిద్రించడం వల్ల శరీరం కొల్లాజెన్ మరమ్మత్తు చేయడంతో పాటు పునరుత్పత్తి చేస్తుంది. అంతేకాకుండా తగినంత నిద్రించడం వల్ల హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. ఒత్తిడి కారణంగా కొల్లాజెన్ నష్టం జరగకుండా ఉంటుంది. దీర్ఘకాలిక ఒత్తిడి కారణంగా కార్టిసాల్ హార్మోన్ ఎక్కువగా విడుదల అవుతుంది.దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి నెమ్మదిస్తుంది. కనుక ఒత్తిడిని తగ్గించుకోవాలి. నడక, శ్వాస వ్యాయామాలు, యోగా వంటివి చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా చర్మం, కీళ్ల కణజాలలు విచ్ఛినం అవ్వకుండా ఉంటాయి.ప్రాసెస్డ్ ఫుడ్స్ వద్దు..అధిక చక్కెరలను తీసుకోవడం వల్ల కొల్లాజెన్ ఫైబర్ లు దెబ్బతింటాయి. కనుక చక్కెర అధికంగా ఉండే ఆహారాలను, అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ను తీసుకోవడం తగ్గించాలి. దీని వల్ల అకాల వృద్ధాప్యం రాకుండా ఉంటుంది. పొట్ట ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. పొట్ట ఆరోగ్యంగా ఉండడం వల్ల పోషకాలు ఎక్కువగా గ్రహించబడతాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కనుక సమతుల్య ఆహారాన్ని, కూరగాయలను, పండ్లను, పులియబెట్టిన ఆహారాలను ఎక్కువగా తీసుకునే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా తగిన ఆహారాలను తీసుకుంటూ, ఒత్తిడి అదుపులో ఉండేలా చూసుకుంటూ, చక్కటి జీవనశైలిని పాటించడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది.తద్వారా చర్మం, కీళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

# నిజాంపేటలో దోమల దండయాత్ర..!!



## జీహెచ్ఎంసి వైఫల్యంపై బీజేపీ నిరసన...

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25:** నిజాంపేట్ ప్రాంతంలో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా తయారైందని, దోమల నియంత్రణలో నిర్లక్ష్యం, డంపింగ్ యార్డ్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలనా వైఫల్యానికి నిదర్శనమని భారతీయ జనతా పార్టీ నాయకులు విమర్శించారు. నిజాంపేట్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, ఇంటి వద్ద నుంచి రోజూ చెత్త సేకరణ జరగకపోవడం, దోమల విజృంభణతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపిస్తూ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బండారి లేఅవుట్ కాలనీలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.కాలనీలో చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నా జీహెచ్ఎంసి అధికారులు స్పందించకపోవడం పాలనా వైఫల్యమేనని విమర్శించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, సెక్రెటరీ సతీష్ కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు ఎన్.ఆర్.కె. ముదిరాజ్, ఉపాధ్యక్షులు సాయికిరణ్, సిద్ధు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు జోసెఫ్‌తో పాటు ఇతర నాయకులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోతుల దాడిలో మహిళకు త్రివ గాయాలు



**శంకరపట్నం ఫిబ్రవరి/25** మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన జనగం కనకవ్వ వయస్సు (65)తన ఇంటి ఆవరణలో పనిచేస్తుండగా కోతుల మంద ఒక్కసారిగా వచ్చి మీద పడి దాడి చేశాయి. ఈ ఘటనలో కనకవ్వ కాలుకు తీవ్ర గాయాలు కాగా ఎడమ చేయి వేలిభాగానికి కూడా కరిచాయి. చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ గోపి సంఘటన స్థలానికి చేరుకొని కనకవ్వకు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## జోహార్ జోహార్ స్వర్గీయ తోకని శ్రీ నివాస్ జోహార్ జోహార్



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 26 పరిగి డివిజన్:** పరిగి కాంసెన్సీలో దాదాపూర్ గ్రామంలో స్వర్గీయ ఆర్మీ జవాన్ తోకని శ్రీనివాస్ విగ్రహ ప్రతిష్టాపనకు సైనికులు మాజీ సైనికులు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరూ మరియు రైతన్నలు మీడియా వారు గ్రామ పెద్దలు ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచి సోదరీమణులు సోదరులు యూత్ విద్యార్థులు విద్యార్థినిలు ప్రతి ఒక్క అన్ని పార్టీల అతీతంగా రేపటి భవిష్యత్తు తరాలకు చిన్నారులు ప్రతి ఒక్కరు 27/2/2026 ఈ ప్రోగ్రాంకు పెద్ద సంఖ్యలో పాల్గొని దిగ్విజయపరచగలరని వికారాబాద్ జిల్లా ఎక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా హృదయపూర్వకంగా సదా మీ సేవలో కోరుకుంటున్నాను జైహింద్ జై భారత్ మాతాకీ జై

## వికారాబాద్ జిల్లా: పరిగిలో గంజాయి పట్టివేత



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 26 పరిగి డివిజన్:** ఇద్దరిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు.. 1.05 కేజీల గంజాయి స్వాధీనం. కేసు నమోదు చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండుకు తరలింపు. స్టీల్ కంపేనీలో పని చేసే లేబర్ కు అమ్మేందుకు బీహార్ నుండి గంజాయి తీసుకువచ్చినట్టు గుర్తించిన పోలీసులు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి 8 వార్డు సందర్శన



**సూర్యాపేట :** తేది:- 25.02.2026 బుధవారం రోజున సూర్యాపేట పట్టణంలోని 8వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3 లో గోపగాని శిరీష గారి నివాసంలో ఎల్లమ్మ తల్లి పండుగకు హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండికత్తి వెంకటేశ్వర్లు (వీఎూ), జూలకంటి నాగేందర్ రెడ్డి, గంగ లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవలో ఎన్జీవోలు ముందుండాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట :** సమాజసేవలో ప్రతీఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. డాక్టర్స్ ఫర్ యు ఎన్జీవో సహకారంతో హెచ్సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్సిఎల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పరికరాలు రోగి సంరక్షణ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని. హెచ్సిఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను మరియు




ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ఇవీజు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు ఇవీజు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఎజూ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి, డాక్టర్ చేతన తీర్థహల్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## సూర్యపేట జిల్లా చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్ కు ఘనంగా సన్మానం



**సూర్యపేట జిల్లా :** 38వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గండూరి రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించడంతో సూర్యాపేట జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కడారి బిక్షం ఆధ్వర్యంలో బుధవారం కార్మిక భవనంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ప్రజల్లో మంచి స్థానం ఉంటుందని అలాగే మన గండూరి రమేష్ 38వ వార్డు ప్రజల మనసు గెలుచుకున్నాడని కొనియాడారు, మూడవసారి హ్యాట్రిక్ విజయం సాధించిన రమేష్ కు చేనేతసాంప్రదాయంలో ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో



సంఘం కోశాధికారి బాల్నే మల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రుద్ర నారాయణ బింగివెంకటేశ్వర్లుకోట రమేష్ జిల్లా సూర్యనారాయణ బడుగు లక్ష్మీనారాయణ నామాల యాదగిరి దూలం వెంకట్ నారాయణ మోత్కూరి శంకర్ తాటి జనార్ధన్, జల్ల శివాజీ తాటి శ్రావన్ చేనేత సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


**సూర్యాపేట 25 ఫిబ్రవరి 2026:** సూర్యాపేట నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు.



## షుగర్ ఉన్నవారు మామిడిపండు తింటే ఏమవుతుంది..? ఈ కొత్త స్టడీ రిపోర్ట్ చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే..

కింగ్ ఆఫ్ ఫ్రూట్స్ అని పిలుచుకునే మామిడిని ఒక్క ముక్క తిన్నా ఎక్కడ చక్కెర స్థాయిలు ఆకాశాన్ని తాకుతాయో అని షుగర్ పేషెంట్లు దానిని దూరం పెడుతుంటారు. కానీ ఇప్పుడు ఆ భయాలకు కాలం చెల్లింది. మధుమేహ వ్యాధిగ్రస్తులు మామిడి పండ్లను ఆస్వాదించడమే కాదు అవి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని అంతర్జాతీయ పరిశోధనలే వెల్లడిస్తున్నాయి. మామిడి సీజన్ వచ్చిందంటే చాలు.. ఆ మధుర ఫలాలను చూసి నోరు ఊరని వారుండరు. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు మాత్రం అబ్బే మామిడి తింటే షుగర్ లెవల్స్ పెరిగిపోతాయి అనే భయంతో ఆ అమృతాన్ని దూరం పెడుతుంటారు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇప్పుడు ఒక తీపి కబురు అందింది. మామిడి పండ్లు తినడం వల్ల షుగర్ పెరగడం పక్కన పెడితే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. టైప్-2 డయాబెటిస్ ఉన్నవారు సరైన పద్ధతిలో మామిడి తింటే అది వారి ఆరోగ్యానికి మేలు చేస్తుందని తేలింది. ఏమిటా పరిశోధన?

సుమారు ఎనిమిది వారాల పాటు నిర్వహించిన ఈ అధ్యయనంలో పరిశోధకులు కొన్ని ఆసక్తికరమైన అంశాలను గుర్తించారు. రోజువారీ అల్పాహారంలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారానికి బదులుగా మామిడిని తీసుకున్న వారిలో చక్కెర స్థాయిలు పెరగకపోగా, నియంత్రణలో ఉన్నట్లు



గమనించారు. మామిడి తినడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడిందని తేలింది. సరైన పరిమాణంలో తీసుకున్నప్పుడు ఇది బరువు పెరగకుండా చేయడంలో కూడా సహాయపడింది.

ఎలా తింటే సురక్షితం? మామిడి పండు తింటే షుగర్ పెరుగుతుందా లేదా అనేది మీరు ఎంత తింటున్నారు, ఎలా తింటున్నారు..? అనే దానిపై ఆధారపడి ఉంటుంది. రోజుకు 250 గ్రాముల కంటే ఎక్కువ మామిడి పండును తీసు కోకూడదు. మామిడి తిన్న రోజున, మీరు తీసుకునే ఇతర కార్బోహైడ్రేట్లు, స్టార్చ్ ఉన్న ఆహారాన్ని తగ్గించాలి. బిర్యానీలు లేదా స్వీట్లు తిన్న తర్వాత మామిడి పండు తింటే మాత్రం షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉంది. మామిడిలో దాగున్న పోషక విలువలుమామిడి కేవలం రుచికి మాత్రమే కాదు, ఇది పోషకాల గని కూడా.. విటమిన్లు: విటమిన్ A, C, B6 పుష్కలంగా ఉంటాయి. ఖనిజాలు: పొటాషియం, ఐరన్ లభిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు: శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే యాంటీఆక్సిడెంట్లు ఇందులో మెండుగా ఉన్నాయి.

# జింబాబ్వేతో మ్యాచ్‌లో రింకూ సింగ్ అనుమానమే!

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో ఇండియా ముందున్న తొలి సవాల్ జింబాబ్వే. ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో భారత్, జింబాబ్వే జట్లు తలపడనున్నాయి. సూపర్-8లో ఒక ఓటమి తర్వాత భారత్‌కు ప్రతి మ్యాచ్ 'డూ ఆర్ డై' లాంటిదే. దాంతో గురువారం జరగనున్న ఈ మ్యాచ్ టీమిండియాకు అత్యంత కీలకం కానుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచులో భారీ తేడాతో ఓటమి చెందడం జట్టుకు మైనస్ అయింది. ఇదే సమయంలో భారత జట్టుకు మరో షాక్ తగిలింది. బ్యాటర్ రింకూ సింగ్ ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా జట్టుకు తాత్కాలికంగా దూరమయ్యాడు. రింకూ తండ్రి ఆరోగ్యం విషమంగా ఉందని, ఆయనను ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. లివర్ ప్రాబ్లమ్ తో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు, కుటుంబానికి మద్దతుగా నిలిచేందుకు రింకూ సింగ్ తన స్వస్థలానికి వెళ్లిపోయాడు. దాంతో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో రింకూ ఆడటం అనుమానమే. అయితే అతడి స్థానంలో జట్టులోకి ఎవరు వస్తారు అనేదానిపై చర్చ జరుగుతోంది. ఈ మ్యాచ్‌కు రింకూ సింగ్ అందుబాటులో లేకపోతే, కచ్చితంగా అక్షర్ పటేల్ అతడికి ప్రత్యామ్నాయం కావచ్చు. దాంతో పాటు బౌలింగ్ కూడా చేస్తాడు. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్ బౌలర్లకు సహకరిస్తుంది.



కనుక ఈ పరిస్థితిలో అక్షర్ జట్టుకు అదనపు స్పిన్ ఆప్షన్‌గా మారతాడు. అక్షర్‌ను జట్టులోకి తీసుకుంటే భారత్ నలుగురు ఆల్‌రౌండర్లతో (శివం దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్) బరిలోకి దిగవచ్చు. దీనివల్ల బ్యాటింగ్ డెప్త్ పెరగడమే కాకుండా బౌలింగ్‌లోనూ బ్యాలెన్స్ వస్తుంది. జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతల్ని కొనసాగిస్తారు. వారికి పాండ్యా తోడవుతాడు. రింకూ లేకపోతే రెండవ ప్రత్యామ్నాయం సంజూ శాంసన్. సంజూ దూకుడుగా ఆడే బ్యాటర్. అవసరమైతే ఇన్నింగ్స్ ప్రారంభించగల ప్లేయర్. మిడిల్ ఆర్డర్‌లో కూడా బ్యాటింగ్ చేస్తాడు. టీమ్ మేనేజ్మెంట్ బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేయాలనుకుంటే ఈ మ్యాచులో సంజూకు అవకాశం ఇవ్వవచ్చు. దీనివల్ల భారీ షాట్లు ఆడగల అదనపు బ్యాటర్ భారత్‌కు అందుబాటులోకి వస్తాడు. భారత్‌కు ఈ మ్యాచ్ కేవలం మరో లీగ్ మ్యాచ్ మాత్రమే కాదు, సెమీఫైనల్ ఆశలు సజీవంగా నిలవాలంటే భారీ విజయంతో నెగ్గాలి. నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకోవడానికి భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది.



# ఐదో ర్యాంక్ దక్కించుకున్న ఇషాన్

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా యువ సంచలనం ఇషాన్ కిషన్ గతకొన్ని రోజులుగా రాకెట్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నాడు. బ్యాటింగ్ విభాగంలో గతనెల టాప్ -50లో కూడా లేని ఇషాన్, తాజా ర్యాకింగ్స్‌లో ఏకంగా టాప్ -5లోకి దూసుకొచ్చేశాడు. రెండేళ్ల తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రీఎంట్రీలో న్యూజిలాండ్‌తో రెచ్చిపోయిన అతడు, ప్రస్తుత టీ20 వరల్డ్‌కప్‌లోనూ రాణిస్తున్నాడు. దీంతో లేటెస్ట్ ర్యాకింగ్స్‌లో ఇషాన్ మరో మూడు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ర్యాంక్ దక్కించుకున్నాడు. మరోవైపు యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ టాప్ 5 నుంచి చోటు కోల్పోయాడు. టీ20 వరల్డ్‌కప్‌లో పేలవ ప్రదర్శన కొనసాగిస్తున్న తిలక్ తాజా ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు దిగజారిపోయాడు. దీంతో ప్రస్తుతం అతడు ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక సౌతాఫ్రికా సెన్సేషన్ ప్లేయర్ డివాల్డ్ బ్రేవిస్ ఏకంగా 10 స్థానాలు ఎగబాకాడు. ఫలితంగా అతడు టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక టీమ్‌ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ టాప్‌లోనే కొనసాగుతున్నాడు. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో తిలక్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. వన్‌డౌన్‌లో బరిలోకి దిగుతున్నా ఇప్పటిదాకా అతడి నుంచి పెద్ద ఇన్నింగ్స్ రాలేదు. మొత్తం 5 మ్యాచ్‌ల్లో అతడు కేవలం 107 పరుగులే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 118 మాత్రమే ఉండడం గమనార్హం. దీంతో జింబాబ్వేతో సూపర్ 8 మ్యాచ్‌లో అతడి ప్లేస్ డేంజర్‌లో పడింది. అతడిని పక్కన పెట్టేసి ఇంకో ఆటగాడికి అవకాశం ఇవ్వాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఇషాన్ కిషన్ ఈ టోర్నీలో రాణిస్తున్నాడు. ఇప్పటిదాకా 5 మ్యాచ్‌ల్లో 35 సగటుతో 176 పరుగులు చేశాడు. 193.41 స్ట్రైక్ రేట్‌తో 19 ఫోర్లు, 11 సిక్స్‌లు బాదాడు. ఈ వరల్డ్‌కప్‌లో భారత్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ (180 పరుగులు) అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు.

# రోహిత్ రికార్డుపై కన్నేసిన పాండ్యా

భారత సీనియర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన తరం అత్యుత్తమ టీ20 క్రికెటర్లలో ఒకడిగా గుర్తింపు పొందాడు. బ్యాట్స్‌మన్‌గా అంతర్జాతీయ టీ20ల్లో 2000కి పైగా పరుగులు సాధించిన పాండ్యా, బౌలర్‌గా కూడా 100కి పైగా వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు ఫీల్డర్‌గా కూడా తన సత్తా చాటుతూ రోహిత్ శర్మ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టేందుకు సిద్ధమవుతున్నాడు. గత పదేళ్లలో భారత జట్టు చిన్న ఫార్మాట్‌లో అజేయ శక్తిగా ఎదిగింది. ఈ కాలంలో ఆధునిక కాలపు సూపర్‌స్టార్లను భారత క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేసింది. ఆ జాబితాలో హార్దిక్ పాండ్యా పేరు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 2016లో ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరిగిన మ్యాచ్‌తో హార్దిక్ పాండ్యా భారత్ తరపున టీ20 ఫార్మాట్‌లో అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్ నుంచి టీమిండియాలో కీలక సభ్యుడిగా మారాడు. అయితే గాయాల కారణంగా కొంతకాలం అతని ప్రదర్శనలకు బ్రేక్ పడింది. హార్దిక్ పాండ్యా ఇప్పటివరకు భారత్ తరపున 134 అంతర్జాతీయ ా20× మ్యాచ్‌లు ఆడాడు. ఇది మూడు ఫార్మాట్లలో అతను ఆడిన అత్యధిక మ్యాచ్‌ల సంఖ్య. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లో కూడా పాండ్యా ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 2024లో టీ20 క్రికెట్‌కు రిటైర్ అయ్యాడు. తన కెరీర్‌లో 159 టీ20ఐ మ్యాచ్‌లు ఆడి మొత్తం 65 క్యాచ్‌లు పట్టుకున్నాడు. ఇది భారత ఆటగాళ్లలో అత్యధిక క్యాచ్‌ల రికార్డు. 30-యార్డ్ సర్కిల్‌లో ఫీల్డింగ్ చేస్తూ సురక్షితమైన చేతుల జోడిగా రోహిత్ పేరుపొందాడు. ముఖ్యంగా యువ దశలో భారత్‌కు అతను వేగవంతమైన ఫీల్డర్‌గా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా 64 క్యాచ్‌లతో రోహిత్ రికార్డును అధిగమించే దశకు చేరుకున్నాడు. ఈ





జాబితాలోని చాలా మంది ఆటగాళ్లు భారత క్రికెట్‌కు దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ ప్లేయర్లు.

# పవర్‌ప్లేలో ప్రపంచ రికార్డుతో ఉగ్రతాండవం




పాకిస్తాన్ స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది తన పాత ఫామ్‌కు తిరిగొచ్చినట్లు కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 మ్యాచ్‌లో పవర్‌ప్లేలోనే అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్ ఆరంభంలోనే ఇంగ్లాండ్‌ను షాక్‌కు గురి చేశాడు. మూడు ఓవర్లలో మూడు వికెట్లు తీసి, వరల్డ్ రికార్డ్‌ను కూడా తన పేరిట రాసుకున్నాడు. ఇంగ్లాండ్ 165 పరుగుల లక్ష్యంతో చేజింగ్‌కు దిగిన వేళ, మ్యాచ్‌కు ముందు పేలవ ఫాంతో కనిపించిన షాహీన్ అఫ్రిది, ఇంగ్లాండ్ బ్యాటర్లను క్రీజ్‌పై నిలబడటం కూడా కష్టంగా మారేలా బౌలింగ్ చేశాడు. తొలి బంతి నుంచే పాత షాహీన్ అవతారం కనిపించింది. సెమీఫైనల్ కలతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను పవర్‌ప్లేలోనే షాహీన్ అఫ్రిది ఛిన్నాభిన్నం చేశాడు. తొలి ఓవర్ వేసిన షాహీన్, మొదటి బంతికే ఫిల్ సాల్ట్‌ను ఔట్ చేశాడు. టీ20 అంతర్జాతీయాల్లో తొలి బంతికే అత్యధిక వికెట్లు తీసిన రికార్డ్ ఇప్పటికే అతని పేరిట ఉంది.

# నేడు చెన్నై వేదికగా జింబాబ్వేతో మ్యాచ్



### టీం ఇండియా తుది జట్టులో కీలక మార్పులు

### సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు

### ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తుది జట్టులోకి!

టీ20 ప్రపంచ కప్ సెమీ ఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే జింబాబ్వేపై భారీ విజయం టీం ఇండియాకు అనివార్యం. ఈ కీలక మ్యాచ్ కోసం భారత జట్టులో మూడు మార్పులు చోటు చేసుకోనున్నాయి. తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్, రింకు సింగ్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడే అవకాశం ఉంది. రింకు వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లడంతో సందిగ్ధత నెలకొంది. టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీం ఇండియా ప్రస్థానం ఉత్కంఠగా మారింది. ప్రతి మ్యాచ్ చావో రేవో అన్నట్లుగా మారడంతో జట్టు సెమీ ఫైనల్ చేరాలంటే కేవలం గెలుపుతో పాటు అదృష్టం కూడా తోడవ్వాలి. ముఖ్యంగా దక్షిణాఫ్రికా చేతులో ఎదురైన 76 పరుగుల ఘోర పరాజయం భారత్ నెట్ రన్ రేట్‌ను మైనస్‌లోకి నెట్టేసింది. ఈ పరిస్థితుల్లో భారత జట్టుకు గండం గట్టెక్కాలంటే జింబాబ్వేపై సాధారణ విజయం సరిపోదు. ఒక భారీ విధ్వంసం సృష్టించి, జింబాబ్వేను చిత్తుగా ఓడించి రన్ రేట్‌ను గణనీయంగా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే వెస్ట్ ఇండీస్‌తో జరిగే చివరి పోరులో కూడా భారత్‌కు అవకాశం ఉంటుంది. ఈ కీలకమైన డూ ఆర్ డై మ్యాచ్ గురువారం, 26వ తేదీన చెన్నైలోని వేదికగా జింబాబ్వేతో జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా తుది జట్టులో మూడు కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మార్పులు జట్టు బలాన్ని పెంచి, విజయావకాశాలను మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు. మొదటి మార్పుగా, ఫామ్ లేమితో గత కొంతకాలంగా సతమతమవుతున్న తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. సంజు శాంసన్ బ్యాటింగ్‌లో స్థిరత్వాన్ని, దూకుడును తీసుకురాగలడని భావిస్తున్నారు. రెండవ మార్పుగా, వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తుది జట్టులో చేరవచ్చు. అక్షర్ పటేల్ తన స్పిన్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ కీలక పరుగులు చేయగలడు. మూడవ, అత్యంత కీలకమైన మార్పు రింకు సింగ్‌కు సంబంధించింది. రింకు సింగ్ కుటుంబ అత్యవసర పరిస్థితుల కారణంగా హుటాహుటిన జట్టును వీడి ఇంటికి వెళ్ళిపోయినట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# సచిన్ విషయంలో తప్పు చేశాను


**• అంపైర్ స్టీవ్ బక్నర్ కీలక ప్రకటన**

క్రికెట్ చరిత్రలో అత్యంత వివాదాస్పద నిర్ణయాలలో ఒకటి మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. అందుకు కారణం సచిన్ విషయంలో తాను తప్పు చేశానని అంపైర్ స్టీవ్ బక్నర్ స్వయంగా అంగీకరించారు. 2003-04 ఆస్ట్రేలియా పర్యటనలో బ్రిస్బేన్ టెస్టులో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌ను స్టీక్ బక్నర్ ఎల్బీడబ్ల్యూ అవుట్‌గా ప్రకటించిన ఘటన అభిమానులకు నేటికీ గుర్తుంది. అయితే 22 ఏళ్ల తర్వాత ఆ మ్యాచ్ అంపైర్ స్టీవ్ బక్నర్ తొలిసారిగా సచిన్ ఎల్బీడబ్ల్యూ నిర్ణయం తప్పని బహిరంగంగా అంగీకరించారు. 79 ఏళ్ల బక్నర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ రోజు బంతి స్టంప్స్‌ను తాకడం లేదని, తాను సచిన్‌ను ఔట్ ఇచ్చి ఉండాల్సింది కాదన్నారు. ఆయన చేసిన ఈ ప్రకటనతో రెండు దశాబ్దాలుగా పలుమార్లు కొనసాగిన చర్చకు తెరపడింది. జీవితంలో కొన్ని తప్పులు జరుగుతాయని, సచిన్ విషయంలో తాను చేసిన తప్పును అంగీకరిస్తున్నానని బక్నర్ స్పష్టం చేశారు. 2003-04లో బ్రిస్బేన్‌లో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జాసన్ గిలెస్పీ వేసిన ఒక బంతిని సచిన్ వదిలేయడానికి ప్రయత్నించాడు. ఆ క్రమంలో బంతి సచిన్ ప్యాడ్లకు తగిలింది. ఆస్ట్రేలియా ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేయడంతో అంపైర్ స్టీవ్ బక్నర్ ఆ అప్పీల్‌ను అంగీకరిస్తూ వేలెత్తి సచిన్‌ను ఔట్ అని ప్రకటించారు. ఆ సమయంలో సచిన్ కేవలం 3 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. తరువాత టీవీ రిప్లేలో బంతి స్టంప్స్ పైనుంచి వెళ్తున్నట్లు స్పష్టంగా కనిపించింది. కామెంటరీ బాక్స్‌లో ఉన్న దిగ్గజ వ్యాఖ్యాత టోనీ గ్రేగ్ కూడా దీనిని చెత్త నిర్ణయంగా పేర్కొన్నారు. ఇది చాలా దారుణమైన నిర్ణయం. నిర్ణయం తీసుకునే ముందు బంతి లైన్, బౌన్స్‌ను అంపైర్ బక్నర్ గమనించి ఉండాల్సింది అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ రోజుల్లో డిఆర్ఎస్




వ్యవస్థ అందుబాటులో లేదు. అందువల్ల అంపైర్ నిర్ణయమే ఫైనల్ అని భావించేవారు. ఈ ఒక్క నిర్ణయం క్రికెట్ ప్రపంచంలో పెద్ద వివాదాన్ని సృష్టించింది. సచిన్‌కు వ్యతిరేకగా బక్నర్ గతంలో కూడా తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని చాలా మంది భారత అభిమానులు నమ్మేవారు. బ్రిస్బేన్ టెస్ట్ లాంటి ఎన్నో ఘటనల్ని టీమిండియా ఫ్యాన్స్ ఎన్నటికీ మరిచిపోరు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ప్రతి పెద్ద మ్యాచ్ సమయంలోనూ సచిన్ కు వ్యతిరేకంగా బక్నర్ ఇచ్చిన నిర్ణయాలపై తరచుగా చర్చ జరిగేది.

# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్




ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచరల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 'ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అదిరిపోయే సాహిత్యం అందించారు. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ వస్తుండగా, సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది.



# కొత్త తిరుపతిని చూస్తారు

## : దర్శకుడు అజయ్ భూపతి

'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

-----



# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః



తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.



# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

## అన్నపూర్ణలో ప్రారంభించిన దర్శకధీరుడు జక్కన్న

తెలుగు సినీ ఇండస్ట్రీలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్‌ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి'లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా జక్కన్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ సినీ నిర్మాణ సంస్థలకు భారత్ నుంచే అత్యుత్తమ సాంకేతిక నిపుణులు వెళ్తున్నారు. అయితే, ఆ అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు ఉండటం లేదు. 'బాహుబలి', 'ఈగ' వంటి సినిమాలు తీస్తున్నప్పుడు మనకు గనుక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్య ఉంటే ఇంకా ఉత్తమంగా ఎలా చేయొచ్చు? అనుకునేవాడిని. ఇప్పుడు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

## తమన్నా భాటియా వెల్లడి



నటీనటులు
ఇండస్ట్రీలో వరుస
అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్దార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.

------------

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com